
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 19, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



## కరీంనగర్ జిల్లా కోర్టుకు
# బాంబు బెదిరింపు



2లో

# ఇదేంటి బాస్ నేనింతే..!




2లో

భీమారం, ప్రభాతవార్త : భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ ఓ అధికారి రూ(రే)టే సెపరేట్ గా మారింది. గ్రామ అభివృద్ధికి తోడ్పడాల్సిన అధికారి, నిబంధనలను తుంగలో తొక్కి చెప్పిందే వేదం.. చేసిందే చట్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నూతన గృహ నిర్మాణ అనుమతుల విషయంలో పక్షపాత వైఖరి ప్రదర్శిస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




**మన్నెగూడెం అధికారి రూ(రే)టే సెప"రేట్"**

గ్రామంలో వ్యక్తులను బట్టి చట్టాలు .. | ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలి

## ప్రారంభమైన
# రంజాన్ మాసం

### నెలరోజుల ఉపవాస దీక్షలు

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త: ముస్లింలకు అత్యంత పవిత్రమైన పుణ్యదాయక మాసం రంజాన్ నేటి నుండి ప్రారంభం కానుంది. జిల్లా వ్యాప్తంగా ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. జీవన ప్రయాణంలో తెలిసీ తెలియక చేసిన తప్పులకు క్షమాభిక్ష కోరుతూ, ఆత్మశుద్ధి సాధిస్తూ భక్తిభావంతో రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరిస్తారు. రంజాన్ కేవలం ఉపవాసాల కాలమే కాకుండా, మనిషి ఆత్మోన్నతికి మార్గం చూపే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తారు.



2లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు
# త్వరగా పూర్తి చేయాలి



ఇందిరమ్మ ఇళ్లలో మౌళిక వసతులు కల్పించాలి
లబ్ధిదారులకు అన్ని వసతులతో అందజేయాలి
స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి అన్ని వసతులతో లబ్ధిదారులకు అందజేయాలని తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ అధికారులను ఆదేశించారు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్,, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. బుధవారం మొదటగా నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలు, పాఠశాల ఏర్పాటు గురించి మరియు కల్పిస్తున్న మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

2లో

# రంజాన్ మాసం ప్రారంభం

## నెలరోజుల ఉపవాస దీక్షలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** ముస్లింలకు అత్యంత పవిత్రమైన పుణ్యదాయక మాసం రంజాన్ నేటి నుండి ప్రారంభం కానుంది. జిల్లా వ్యాప్తంగా ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. జీవన ప్రయాణంలో తెలిసీ తెలియక చేసిన తప్పులకు క్షమాభిక్ష కోరుతూ, ఆత్మశుద్ధి సాధిస్తూ భక్తిభావంతో రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరిస్తారు. రంజాన్ కేవలం ఉపవాసాల కాలమే కాకుండా, మనిషి ఆత్మోన్నతికి మార్గం చూపే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తారు.



### రంజాన్ ప్రత్యేకత :

ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఇస్లాం మతానికి మూలాధారమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే అవతరించిందని విశ్వసిస్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ శరీరం, మనసు, ఆత్మను పవిత్రం చేసుకోవడం ప్రధాన లక్ష్యం. అరబ్బీ పదమైన రమ్జ్‌కు దహనం అనే అర్థం ఉండగా, ఉపవాసాల ద్వారా పాపాలు దహించుకుపోతాయని మత పెద్దలు చెబుతారు.

### షబ్-ఏ-ఖద్ర్ మహిమ :

రంజాన్ మాసంలో వచ్చే పవిత్ర రాత్రిని షబ్-ఏ-ఖద్ర్ లేదా లైలతుల్ ఖద్ర్‌గా పిలుస్తారు. వేరే నెలల పూజల కంటే శ్రేష్ఠమైన రాత్రిగా భావిస్తారు. రాత్రి ప్రత్యేక నమాజులు, ఖురాన్ పఠనం, దైవ స్మరణతో మసీదులు కిటకిటలాడనున్నాయి. భక్తులు రాత్రంతా ప్రార్థనలు చేస్తూ దైవ కృపను కోరుకుంటారు.

### సహారి - ఇఫ్తార్ సంప్రదాయం :

సూర్యోదయానికి ముందు తీసుకునే ఆహారాన్ని సహారి అంటారు. ఇది ఉపవాసానికి శక్తినిస్తుంది. సూర్యాస్తమయం అనంతరం ఉపవాసం విరమించడాన్ని ఇఫ్తార్ అంటారు. ఖర్జూరం, నీటితో ఉపవాసం ముగించడం సంప్రదాయం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఇఫ్తార్ చేసుకోవడం ద్వారా ఐక్యత, సోదరభావం పెంపొందుతుంది.

### తరావీ ప్రార్థనలు

రంజాన్ మాసంలో నిర్వహించే తరావీ నమాజులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రతి రాత్రి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖురాన్ పఠనం చేస్తారు. దీని ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని మతపెద్దలు పేర్కొంటు న్నారు.

### జకాత్, ఫిత్రా - దానధర్మాల ప్రాముఖ్యత :

రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా చెల్లించడం ముస్లింలకు విధిగా ఉంటుంది. సంపాదనలో భాగాన్ని పేదలకు అందించడం ద్వారా సామాజిక సమానత్వం, పరస్పర సహకారం పెరుగుతుంది. పండుగ నమాజ్‌కు ముందు ఫిత్రా చెల్లించడం ఆనవాయితీ. దానధర్మాల ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందుతాయి. రంజాన్ మాసం మనిషిలో క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, భక్తి వంటి విలువలను పెంపొందిస్తుంది. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సహజీవన స్ఫూర్తిని బలపరుస్తూ ఈ పవిత్ర మాసం మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తోంది.



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# త్వరగా పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇళ్లలో మౌళిక వసతులు కల్పించాలి**

**లబ్ధిదారులకు అన్ని వసతులతో ఇల్లు అందజేయాలి**

**స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజంగ్ డైరెక్టర్ వి పి గౌతమ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి అన్ని వసతులతో లబ్ధిదారులకు అందజేయాలని తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజంగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ అధికారులను ఆదేశించారు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజంగ్ డైరెక్టర్ వి పి గౌతమ్,, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. బుధవారం మొదటగా నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. లబ్దిదారుల వివరాలు, పాఠశాల ఏర్పాటు గురించి మరియు కల్పిస్తున్న మోళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాల పట్టణం 15 వార్డు గాంధీనగర్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజంగ్ డైరెక్టర్ వి పి గౌతమ్, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజంగ్ డైరెక్టర్ వి పి గౌతమ్, మాట్లాడుతూ నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రదేశంలో లబ్ధిదారులకు అన్నిరకాల మోలిక సదుపాయాలు కల్పించాలని ఈ ప్రాంతంలోనే పాఠశాల ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, మేస్త్రి లు కూడా సహకరిచాలని, నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సి న మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.

# మహిళల సంక్షేమమే అందరి బాధ్యత

**మహిళలకు సామాజిక భద్రత కోసం కృషి చేయాలి**

**స్టేట్ సెర్ప్ జెండర్ ప్రాజెక్టు డైరెక్టర్ జమున**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మహిళల సంక్షేమమే మనందరి బాధ్యత అని ఈ ఆధునిక దేశంలో మహిళలు ఇంకా వివక్షను ఎదుర్కొవడం జరుగుతుందని, వారికీ సరియైన గుర్తింపు లభించడం లేదని అందుకోసం మహిళల కోసం, వారి హక్కుల కోసం, వారి రక్షణ కోసం సెర్ప్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మండల, గ్రామ మహిళ సమాఖ్య ల ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో జెండర్ సఖీ కమిటీ ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని స్టేట్ సెర్ప్ జెండర్ డైరెక్టర్ జెమున తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల సమాఖ్య పదధికారులకు, సోషల్ యాక్షన్ సభ్యులకు మరియు ఏపియం లకు జెండర్ రిసోర్స్ సెంటర్ నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు., ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహిళలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలు, వేధింపుల పట్ల వారికీ అండగా ఉండుటకు మహిళ సమాఖ్య ల ద్వారా వారికీ తోడుగా ఉండేలా, ముఖ్యగా గృహ హింస, వరకట్న వేధింపులు, ఈవ్ టీజింగ్, అత్యాచారాలు, అక్రమ రవాణా తదితర అంశాలు ఎదురైనప్పుడు బాధితులకు సత్వరా న్యాయం జరిగేలా, అలాంటి అన్యాయాలు జరగకుండా జెండర్ కమిటీ సభ్యులు చూడాలని, స్థానిక సంస్థల సహకారం అంటే పోలీసు వారితో, న్యాయ సలహాలు తదితరుల సహకారంతో బాధితులకు అండగా ఉండాలని, న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరణ్ మాట్లాడుతు జిల్లా లో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో, 18 మండలాల్లో మండల సమాఖ్యల ద్వారా జెండర్ రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు అండగా ఉండేలా చూడటం జరిగుతుందని అన్నారు. సెర్ప్ ఎపిడి పి. సునీత మాట్లాడుతు జగిత్యాల జిల్లా లో ఇప్పటికే మహిళలకు సమస్యలు ఉంటే జిల్లా, మండల సమాఖ్య లో ఉన్న జెండర్ కమిటీ ల ద్వారా పరిష్కార చూసేలా చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ జెండర్ ప్రాజెక్టు అధికారి లింగయ్య గౌడ్ మాట్లాడుతు జెండర్ కమిటీ కోసం ప్రతి మండలంలో కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అట్టి కార్యాలయం లో చార్టులు, బోర్డులు, రికార్డులు ఏర్పాటు చేసి సమస్యలు వచ్చి నప్పుడు అందులో నమోదు చేసి ఎప్పటికప్పుడు పరిష్కారం చూసేలా చేయడం, అందుకోసం సెర్ప్ ద్వారా ప్రత్యేక శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ డిపియం రమేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఎన్. ఆమనీ, కోశాధికారి సి. హెచ్. హరిత, జిల్లా ఐబీ హేచ్.డి. ఎపియం గంగాధర్, ఎల్. హెచ్ ఎపియం త్రివేణి, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి ఎపియం లు సమత, రాజయ్య, ప్రవీణ్, మూడు మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, కార్యదర్శి, కోశాధికారులు, జెండర్ కమిటీ సభ్యులు, జిల్లా సమాఖ్య సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు హాజరయ్యారు.

### కరీంనగర్ జిల్లా కోర్టుకు

# బాంబు బెదిరింపు

**డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు.. ఫేక్ మెయిల్‌గా నిర్ధార**

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కోర్టు భవన సముదాయంలో ఆర్డిఎక్స్ బాంబులు అమర్చినట్టు జిల్లా జడ్జి ఆఫీసియల్ మెయిల్ కు మెయిల్ రావడంతో అప్రమత్తమైన పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేసి ఎలాంటి ఆధారాలు లభించకపోవటంతో అది ఫేక్ మెయిల్ గా తేల్చారు. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం 9గంటల 5 నిమిషాల ప్రాంతంలో జిల్లా జడ్జి ఆఫీసియల్ మెయిల్ కు (సున్నియా దాసన్ ఔట్ లుక్ డాట్ కామ్) పేరా పంపారు. అందులో మీ కోర్టులో మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు పేలడానికి 12 ఆర్డిఎక్స్ బాంబులు అమర్చబడ్డాయని మధ్యాహ్నం ఇస్లామిక్ ప్రార్థనకు ముందు అన్ని న్యాయమూర్తులను ఖాళీ చేయండని ఆ మెయిల్ లో తెలిపినట్లు సమాచారం.. కోర్టు పరిపాలన అధికారి సిబ్బంది కోర్టు విధులకు హాజరైన తర్వాత విధిగా మెయిల్ చెక్ చేయగా ఇది బయటపడిందన్నారు. అప్పటికే అన్ని కోర్టులలో న్యాయమూర్తులు కేసుల విచారణలు ప్రారంభించారు. కోర్టు సిబ్బంది సమాచారంపై డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది కోర్టు భవన సముదాయంలో తనిఖీలు నిర్వహించి ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్ పోలీసులు దీనిపై విచారణ జరుపుతుండగా జిల్లా కోర్టు చరిత్రలో మొదటిసారి కోర్టుకు బాంబు బెదిరింపు రావడం గమనార్హం.

## మన్నెగూడెం
## అధికారి రూ(రే)టే సెప"రేట్"

**గ్రామంలో వ్యక్తులను బట్టి చట్టాలు**

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలి**

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ ఓ అధికారి రూ(రే)టే సెపరేట్ గా మారింది. గ్రామ అభివృద్ధికి తోడ్పడాల్సి న అధికారి, నిబంధనలను తుంగలో తొక్కి చెప్పిందే వేదం.. చేసిందే చట్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నూతన గృహ నిర్మాణ అనుమతుల విషయంలో పక్షపాత వైఖరి ప్రదర్శిస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### డబ్బు, పలుకుబడి వారికో న్యాయం.. పేదవాడికో రూలా?

పంచాయతీ చట్టం ప్రకారం ఎవరైనా గ్రామంలో కొత్త ఇల్లు నిర్మించాలంటే నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ (ఖాళీ స్థలం) తప్పనిసరిగా వదలాల్సి ఉంటుంది. అయితే, మన్నెగూడెం ఆ అధికారి మాత్రం "అంగబలం, అర్థబలం" ఉన్న వారికి ఒకలా, లేని వారికి మరోలా నిబంధనలు వర్తింపజేస్తున్నారని సమాచారం. నూతన గృహ నిర్మాణం కొందరికి ఒక్క ఫీటు కూడా సెట్‌బ్యాక్ లేకపోయినా అనుమతులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో ఆర్థికంగా బలహీనులైన వారిపై మాత్రం అంగుళం తేడా వచ్చినా అనుమతులు నిరాకరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. నూతన గృహ నిర్మాణం నిబంధనలు గ్రామంలోని అందరికీ సమానంగా ఉండాలి కానీ, ఇలా వ్యక్తులను బట్టి మార్చడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారి తన అనుకూల వర్గానికి కొమ్ముకాస్తూ, సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేయడంపై గ్రామంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోతే ఈ అక్రమాలు ఇంకా పెరిగిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి

మన్నెగూడెం గ్రామంలో జరుగుతున్న ఈ పరిణామాలపై మండల, జిల్లా స్థాయి అధికారులు స్పందించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. గ్రామంలో గృహ నిర్మాణ అనుమతుల్లో జరిగిన, జరుగుతున్న అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీసి, తప్పులు నిర్ధారణయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని ప్రణాళిక బద్దంగా పెంపొందించుకోవాలి

### జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విద్యార్థులు తమ వృత్తి మార్గాన్ని ప్రణాళికబద్ధంగా రూపొందించుకొని, అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిబి. సత్యమ్మపిలుపునిచ్చారు.బుధవారం జగిత్యాలలోని స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ , ఉపాధి కల్పన కార్డ్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యమ్మ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏయే రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం!!ఉపాధి కల్పన కార్డ్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి లభించే సీనియారిటీ, స్థానికత ఆధారంగా లభించే ప్రాధాన్యతలను వివరించారు.ఉపాధి కార్యాలయం ద్వారా నిర్వహించే ఉద్యోగ మేళాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది కుమారి, ప్రసన్న, సదానందంలు విద్యార్థులకు ఉపాధి కార్డు నమోదు ప్రక్రియను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. కార్యాలయం ద్వారా ఈ రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయబడుతుందని, అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. చంద్రయ్య, కెరియర్ గైడెన్స్ కోఆర్డినేటర్ జి. నీరజ, మెంటార్లు జి. తిరుపతి, డాక్టర్ జి. శ్రీలత ఇతర అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించి కళాశాలకు మంచి గుర్తింపు తేవాలి

### జెఎన్టీయు ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి క్రీడలో మెరుగ్గా రాణించి మంథని జేఎన్టీయూ కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అన్నారు.సీఎం కప్ రెండవ దఫా జిల్లాస్థాయి పోటీలో గెలుపొందిన మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం .ఉదయ్ కుమార్ అభినందించారు. బుధవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సుల్తానాబాదలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ, సైక్లింగ్ పోటీల లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. అలాగే జిల్లా జట్టుకు ఎంపికైన రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు వెళుతున్న సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సైక్లింగ్ ఎం మైత్రి. ఇ సృజన, వాలీబాల్ లోకె.విజేత, బి అనుశ్రీ, కబడ్డీ లో డి. అక్షయ, బ్యాడ్మింటన్ ఎం పవిత్ర, ఎం మైత్రిలు రాష్ట్రస్థాయి పోటీల లో పాల్గొననున్నారు. అలాగే బాలుర కబడ్డీ లో ఎల్. సత్యసాయి, బి లక్ష్మణ్ రాథోడ్, బి శ్రీనివాస్, సిహెచ్ ప్రభాస్, బి రఘువతి, వాలీబాల్ టీ. సాయి, జె.జనార్ధన్, డి భరత్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళిశ్యాంరెడ్డి, జి సునీల్ కుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలంలో పెంబట్ల గ్రామ శివారు లోవెల్లటూర్ గ్రామానికి చెందిన వకుళాభరణం నర్సింహస్వామి(68 ) అను వ్యక్తి బుధవారం తన భార్య రమాదేవితో కలిసి పెంబట్ల గ్రామంలో గల దుబ్బ రాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చి,దర్శనం చేసుకొని తిరుగు వెళ్ళు క్రమంలో మధ్యాహ్నం అందాద 12:25 గంటల సమయంలో తాను నడుపుతున్న స్కూటీని అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడం వలన స్కూటీ అదుపుతప్పి రోడ్డు పక్కన పడగా తల లోపల బలమైన గాయం కాగా చికిత్స కొరకు జగిత్యాల తరలించగా మార్గమధ్యంలో చనిపోయినాడు, అతని తల్లి రమాదేవి కి స్వల్ప గాయాలు అయ్యాయని అతని పెద్ద కొడుకు వకుళాభరణం సత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు ను దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి. గీత వెల్లడించారు

# వివాహిత ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



మండలంలోని మంగపేట గ్రామ పంచాయితీ పరిదిలోని బూరుగుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొండేటి రేష్మ (24)కడుపు నొప్పి బాద భరించలేక ఈనెల 16వ తేదిన పురుగుల మందు తాగింది, చికిత్స కోసం కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించాగా,అక్కడి నుండి వైద్యుల సూచన మేరకు తిరిగి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మంథని మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సుంకరి సరిత మహేశ్ కూతురు రేష్మను కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ పంచాయితీ పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొండేటి కోటేశ్వర్తో మూడు సంవత్సరాల కిందట వివాహం చేశారు.వీరిద్దరి కాపురంలో ఒక కతూరు ఉన్నారు.తరచు కడుపు నొప్పి రావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులుపేర్కొన్నారు.మృతురాలుకుభర్తకోటేశ్వర్,కూతురు శ్రేయాన్వి ఉన్నారు.రేష్మ మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని మృతురాలు తల్లి సుంకరి సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.వెంకటేష్ తెలిపారు.

## జూలపల్లి అడిషనల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దా పూర్ గ్రామపంచాయతీకి సం బంధించి గ్రామంలో కొన్నిచోట్ల విరిగిన స్తంభాలను తీసివేసి, వాటి స్థానంలో కొత్త స్తంభా లను,కొన్ని స్తంభాలు విరిగి పోయే స్థితిలో ఉన్నవి.వాటిని కూడా మార్చివేసి, అదేవిధంగా కొన్ని కొత్త వీధులకి సరిపడా స్తంభాలను వేయగలరని, దానికి సరిపడా థర్డ్ వైర్ అనేది కూడా అమర్చగలరని, గ్రామానికి సం బంధించిన విద్యుత్ సమస్యల పట్ల చర్యలు తీసుకోగలరని సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జె కె యాదవ్ లు జూలపల్లి ఏఈ హరీష్ కు వినతి పత్రం అందజేశారు.

## కో అప్షన్ పదవులు.. నియా మకాలు ఇలా..

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2019 నూతన మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ల లో, మున్సిపాలిటీల్లో కో అప్షన్ సభ్యుల నియామకాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆ ఉత్తర్వుల వివరాలను తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. పాలక వర్గాల ఎన్నికలు పూర్తయ్యాక ఆయా కార్పొరేషన్, మున్సిపాలిటీల వార్డులు, డివిజన్ల సంఖ్య ఆధారంగా కమిషనర్ కో అప్షన్ సభ్యుల ఎంపిక కోసం ప్రత్యేక నోటిఫికేషన్ ప్రకటిస్తారు.అర్హత కలిగిన అభ్యర్థులు నామినేషన్లు సమర్పిస్తారు.మైనారిటీ కోటా కింద పోటీ చేసే వారు తమ కుల ధ్రువీకరణ పత్రంను నామినేషన్ తో జత చేయాలి.అభ్యర్థులు తమ అర్హత లను వెల్లడించాల్సి ఉంటుంది.పదవుల కంటే ఎక్కువ పోటీ ఉంటే కౌన్సిలర్లు/కార్పొరేటర్లు చేతులెత్తే విధానం ద్వారా లేదా రహస్య ఓటింగ్ ద్వారా కో అప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. కో అప్షన్ సభ్యులుగా పోటీ చేసే వారు సంబంధించిన కార్పొరేషన్, మున్సిపాలిటీలో ని ఓటర్ జాబితాలో పేరు కలిగి 21 ఏళ్ళు నిండి ఉండాలి.పురపాలనలో అనుభవం, విద్య, వైద్యం, సాంకేతిక, లేదా సామాజిక సేవా రంగంలో అనుభవం లేదా ప్రత్యేక సేవలు చేసి ఉండాలి.,మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా నియమాలు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులైన వారు, లేదా ఇతర చట్ట పరమైన కారణాల వల్ల అనర్హులు కో అప్షన్ సభ్యులు గా పోటీ కి వీలు లేదు. భాధ్యతలు.. అధికారాలు: మున్సిపల్ నూతన చట్టం 2019 సెక్షన్ (4)5 ప్రకారం మున్సిపల్ కో అప్షన్ సభ్యులకు కూడా కౌన్సిలర్ల తో సమాన హోదా ఉంటుంది.మున్సిపల్ పాలక వర్గం ఉన్నంత వరకు కో అప్షన్ సభ్యులుగా కొనసాగుతారు.మున్సిపల్ సమావేశాల్లో వీరు పాల్గొనవచ్చు. ప్రజా పాలనపై చర్చలు చేయవచ్చు.గౌరవ వేతనం, ప్రోత్సహకాలు పొందే వీలుంది.

# నేరాలు-దారుణాలు

## ముంబైలో గుండెపోటుతో వ్యక్తి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎనగందుల మల్లేష్ (51) బుదవారం ఉదయం ముంబైలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఉపాధి నిమిత్తం ముంబైలో పనిచేస్తున్న మల్లేష్ ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.కుటుంబ పోషణ కోసం పెద్ద కుమారుడు ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లగా, మల్లేష్ ముంబైలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం ఐదు గంటల సమయంలో గుండెలో నొప్పిగా ఉందని మిత్రులకు తెలుపటంతో ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మల్లేష్ ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆయన మరణవార్త తెలిసి స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం గొల్లపల్లి లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పెళ్లి వివాదంలో కత్తిపోట్లు

### -ఇరువర్గాలపై కేసులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పెళ్లి విషయంలో తలెత్తిన వివాదం ఉద్రిక్తతకు దారితీసింది మంగళవారం రాత్రి సోమన్‌పెల్లి గ్రామంలో జరిగిన ఈ ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు గాయపడగా,పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయిరాజారం గ్రామానికి చెందిన కాంపెల్లి మోనికకు ఇదివరకే వివాహమైంది.అయితే, పెద్దమనుషుల సమక్షంలో మొదటి భర్తతో విడిపోయిన ఆమె, ప్రస్తుతం సోమన్‌పెల్లి గ్రామానికి చెందిన సాన రాకేష్ అనే వ్యక్తిని వివాహం చేసుకునేందుకు నిశ్చయించుకుంది.ఈ క్రమంలో ఆమె రాకేష్ ఇంట్లోనే ఉంటున్నట్లు తెలుసుకున్న మోనిక తండ్రి కాంపెల్లి సత్తన్న,బంధువు కాంపెల్లి స్వామి మంగళవారం రాత్రి అక్కడికి వెళ్లారు.మోనికను తిరిగి రమ్మని కోరే క్రమంలో రాకేష్‌కు, వారికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.ఆగ్రహానికి గురైన సాన రాకేష్ కత్తితో దాడి చేయడంతో కాంపెల్లి స్వామి, కాంపెల్లి సత్తన్నలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి.బాధితుడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రాకేష్‌పై కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటనపై మోనిక కూడా పోలీసులకు ఫిర్యాదు చేసింది.తన తండ్రి సత్తన్నతో పాటు తన అన్నలైన కాంపెల్లి స్వామి, వినోద్, శ్రీకాంత్ కలిసి రాత్రి వేళ అక్రమంగా రాకేష్ ఇంట్లోకి ప్రవేశించారని ఆమె పేర్కొంది. ఎలా పెళ్లి చేసుకుంటావు.అంటూ తనపై చేయి చేసుకుని,కాళ్లు చేతులు పట్టుకుని బయటకు లాక్కొచ్చారని, తనను బెదిరించారని ఫిర్యాదులో తెలిపింది.మోనిక ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆమె తండ్రి, సోదరులతో సహా నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన జగిత్యాల రూరల్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## దీర్ఘకాలిక అనారోగ్యం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ ధరూర్ గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఓ వృద్ధుడు మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాలు ఇలా ఉన్నాయి.ధరూర్ గ్రామానికి చెందిన ఆరేవెల్లి చిన్న రాజం 80,గత తొమ్మిది ఏళ్లుగా తీవ్రమైన కడుపునొప్పి,నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు అనేక ఆస్పత్రుల్లో చికిత్స పొందినా ఫలితం లేకపోవడంతో,ఆ బాధను భరించలేక జీవితంపై విరక్తి చెంది బుధవారం 2026 ఫిబ్రవరి 18 ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చిన్న రాజం మృతి చెందాడు.మృతుడి భార్య ఆరేవెల్లి భీమక్క ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ ఆత్మహత్య

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడకు చెందిన వెంగల దివ్య అలియాస్ రోహిణి (32) అనే మహిళ బుధవారం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె మనస్తాపానికి గురై బుధవారం ఉదయం సుమారు 6గంటల సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడింది. మృతురాలికి సుమారు 10 సంవత్సరాల క్రితం దినేష్‌తో వివాహం జరగ్గా, వారికి ఇద్దరు పిల్లలున్నారు. మృతురాలి తండ్రి రాజా గంగు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.




# కోరుట్ల పట్టణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

**ఘనంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీనిచ్చి కాంగ్రెస్ పక్షాన నిలిచిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, కోరుట్ల పట్టణ అభివృద్ధి లక్ష ్యంగా పనిచేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 సీట్లతో చైర్మన్ చేసుకోగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ల విజయోత్సవ ర్యాలీ పట్టణంలోని మార్కెట్ యాడ్ నుంచి మొదలుకొని డైమండ్ హోటల్ వరకు కొనసాగింది. ముందుగా మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అలాగే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గం లోని కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని అందులో భాగంగానే కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా తిరుమల వసంత గంగాధర్ ను నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా కృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసి కౌన్సిలర్ల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకు జువ్వాడి నర్సింగ్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని కావున ప్రతి ఒక్కరు కూడా పార్టీ కోసం కృషి చేయాలని, రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్, కౌన్సిలర్లు శీలం జయలక్ష్మి వేణుగోపాల్, పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, దాసరి సునీత రాజశేఖర్, ఎడ్ల జలజరమేష్, రెంజర్ల కళ్యాణి, తెద్దు శ్రీజ విజయ్, ఉమేరా కౌసర్ వాసిద్, సనా సుల్తానా రిజ్వాన్, మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మీనారాయణ, తోట గంగాధర్, వాసీద్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, తోట గంగాధర్, అబ్దుల్ రహీం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మన్నెగూడెం అధికారి రూ(రే)టే సెప"రేట్"

**గ్రామంలో వ్యక్తులను బట్టి చట్టాలు**

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలి**

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ ఓ అధికారి రూ(రే)టే సెపరేట్ గా మారింది. గ్రామ అభివృద్ధికి తోడ్పడాల్సిన అధికారి, నిబంధనలను తుంగలో తొక్కి 'చెప్పిందే వేదం.. చేసిందే చట్టం' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నూతన గృహ నిర్మాణ అనుమతుల విషయంలో పక్షపాత వైఖరి ప్రదర్శిస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**డబ్బు, పలుకుబడి వారికో న్యాయం.. పేదవాడికో రూలా?**

పంచాయతీ చట్టం ప్రకారం ఎవరైనా గ్రామంలో కొత్త ఇల్లు నిర్మించాలంటే నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ (ఖాళీ స్థలం) తప్పనిసరిగా వదలాల్సి ఉంటుంది. అయితే, మన్నెగూడెం ఆ అధికారి మాత్రం "అంగబలం, అర్థబలం" ఉన్న వారికి ఒకలా, లేని వారికి మరోలా నిబంధనలు వర్తింపజేస్తున్నారని సమాచారం. నూతన గృహ నిర్మాణం కొందరికి ఒక్క ఫీటు కూడా సెట్‌బ్యాక్ లేకపోయినా అనుమతులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో ఆర్థికంగా బలహీనులైన వారిపై మాత్రం అంగుళం తేడా వచ్చినా అనుమతులు నిరాకరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. నూతన గృహ నిర్మాణం నిబంధనలు గ్రామంలోని అందరికీ సమానంగా ఉండాలి కానీ, ఇలా వ్యక్తులను బట్టి మార్చడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారి తన అనుకూల వర్గానికి కొమ్ముకాస్తూ, సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేయడంపై గ్రామంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోతే ఈ అక్రమాలు ఇంకా పెరిగిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

మన్నెగూడెం గ్రామంలో జరుగుతున్న ఈ పరిణామాలపై మండల, జిల్లా స్థాయి అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామంలో గృహ నిర్మాణ అనుమతుల్లో జరిగిన, జరుగుతున్న అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీసి, తప్పులు నిర్ధారణయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సామాన్యులకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.




## భీమారం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ తండ్రి మృతి

**కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మరియు సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ తండ్రి పల్లికొండ గంగారం ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతుడి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, మరణానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ అపూర్వ నష్టాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచిస్తూ వారికి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. పల్లికొండ గంగారం జీవిత సగభాగం గల్ఫ్ లోనే గడిసిందని ఇప్పుడు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపే సమయంలో అకాల మరణం వారి కుటుంబంతోపాటు గ్రామంలో విషాద ఛాయలు నింపింది. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని తమ సానుభూతిని తెలియజేశారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

రామగిరి ప్రభాతవార్తా

రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 186 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 15 మంది ఉద్యోగులు హాజరై, 13 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంగాధర్, టి.మల్లిక ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండలం పురగిరి క్షత్రియ పెరుక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మండల పురగిరి క్షత్రియ పెరిక సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు బొడ్డు బుచ్చన్న అధ్యక్షతన పట్టణం లోని కావేరి గార్డెన్ లో సమావేశం నిర్వహించుకొని మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోరుట్ల మండల అధ్యక్షులుగా పోతరాజు రవి, ఉపాధ్యక్షులుగా సున్నం అశోక్, నల్లపు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంఘాని లక్ష ్మణ్, కోశాధికారిగా సంగని పెద్ద నరసయ్య, సంయుక్త కార్యదర్శిగా నల్లపు ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పోతరాజు చిన్న రాజం, సంగని చిన్న రాజం, అర్నర్స రంజిత్ కుమార్, నల్లెల చిన్న మల్లయ్య, బొడ్డు రాధా కిషన్, కోటి గంగాధర్, సంఘని రమేష్, సంఘని చిన్న రాజం, బొడ్డు మల్లేశం, కారుకూరి సురేష్, పోతురాజు శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా నాయకులు నల్లెల మల్లేశం, మీసా వేణు, గడి కొప్పుల గోపాల్, చలిగంటి వినోద్ కుమార్, ముత్తె గట్రాజు, తదితరులు పాల్గొన్నారు

## దేశాయ్‌పేట సరస్వతి అమ్మవారి జాతరలో విప్ ఆది శ్రీనివాస్

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలం దేశాయ్‌పేట గ్రామంలో నిర్వహిస్తున్న సరస్వతి అమ్మవారి జాతర మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ప్రత్యేక పూజల్లో విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, విద్యార్థుల విజయాలకు అమ్మవారి ఆశీస్సులు కోరారు. సరస్వతి దేవి విద్య, జ్ఞానం, కళలకు ప్రతీకగా భావించబడుతుందన్నారు. అనంతరం ఆది శ్రీనివాస్ గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, రహదారి సదుపాయాలు, తాగునీటి సమస్యలపై స్థానిక నాయకులతో చర్చించారు. ప్రభుత్వ పథకాలు గ్రామాలకు సక్రమంగా చేరేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. జాతరలో ప్రజా ప్రతినిధి పాల్గొనడం ద్వారా భక్తి పరమైన ఉత్సవాలకు ప్రభుత్వ స్థాయిలో గుర్తింపు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఆరు కిలోల కణితి తొలగింపు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన 48 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ పట్టణంలోని వాసుదేవ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఆమెను పరీక్షి ంచిన వైద్యులు మనోజ్ కుమార్ పసునూరి కడుపులో అండాశయం యొక్క పెద్ద శ్లేష్మ సిస్టిక్ నియోప్లాజం ను గుర్తించి ఆపరేషన్ చేయాలని సూచించారు. దీంతో బుధవారం విజయవంతంగా ఆపరేషన్ చేసి ఆరు కిలోల కణితిని తొలగించారు. ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు పసునూరి మనోజ్ కుమార్, పసునూరి విజయ శ్రీ, రేగొండ ప్రియాంక, వాసుదేవ ఆసుపత్రి సిబ్బందిని రోగి బంధువులు పలువురు అభినందించారు.

# కన్నుల పండువగా శ్రీ రావుల మల్లికార్జున స్వామి కళ్యాణం

### -కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు



జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం శ్రీ రావుల మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొల్లవారి కేతమ్మ మల్లన్న కళ్యాణం నిర్వహిస్తూ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు బోనాలతో, శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి, శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయంలో బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఒగ్గు కళాకారుల బృందంతో పచ్చ ముగ్గుల పట్నాలతో అగ్నిగుండాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, ఉపాధ్యక్షులు మెండ రాజయ్య, కమిటీ సభ్యులు మారం వెంకట రమణ, మల్లెత్తుల కనకయ్య, వేంసాని కొమురయ్య, మల్లెత్తుల అంజి, నరసయ్య, నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పోశాలు, మాజీ దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, బండి స్వామి, దారవేణి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి స్థానాన్ని ఎస్సీ జనరల్ కు కేటాయించాలి

### జిల్లా కలెక్టర్‌కు టిఏవైఎస్ మండల అధ్యక్షుడు జీడి శ్యామ్ వినతి



మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలో ఎస్సీల జనాభా అధికంగా ఉన్నందున జనాభా ప్రాతిపదికన మానకొండూర్ జడ్పీటిసి స్థానాన్ని ఎస్సి జనరల్‌కు కేటాయించాలని కోరుతూతెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జీడి శ్యామ్ సుందర్ బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మానకొండూర్ మండలంలో గత 199495 నుండి 2025 వరకు జడ్పీటీసీ స్థానం బిసి మహిళకు, బిసి జనరల్ కు కేటాయించారని, నాటి నుండి నేటి వరకు అలాగే కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు జడ్పీటీసీ స్థానం ఎస్సి జనరల్ కు రిజర్వేషన్ కేటాయించలేదన్నారు. మండలంలో ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్నందున జనాభా ప్రతిపదికన జడ్పీటిసి స్థానాన్ని ఎస్సి జనరల్ కు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జనాభా ప్రతిపాదికన మానకొం దూర్ మండల జడ్పీటీసీ స్థానాన్ని ఎస్సి జనరల్ కు కేటాయించాలని జీడి శ్యామ్ వినతి పత్రంలో కోరారు.

# అల్గునూరులో కార్పొరేటర్ విజయోత్సవ ర్యాలీ సభ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ (అలుగునూర్)లో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ కాల్వ మల్లేశం విజయోత్సవ ర్యాలీ, సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్ల హరి శం కర్, కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డితో పాటు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ముందుగా కార్పొరేటర్ కాల్వ మల్లేశం ఆయన సతీమణి స్వప్న, పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో భాగంగా వాడవాడనా ఇంటింటికి వెళ్లి తనను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్ల హరి శంకర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామి రెడ్డి, కార్పొరేటర్లు సర్దార్ రవీందర్ సింగ్, కాల్వ మల్లేశం, నాయకులు రావుల రమేష్, పాశం అశోక్ రెడ్డి, సల్ల మహేందర్ తో పాటు ప్రజా ప్రతి నిధులు, నాయకులు, డివిజన్ ప్రజలు తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశం, సమాజం పట్ల అభిమానం కలిగి ఉండాలి

.ఆర్ ఎస్ ఎస్ దక్షి ణ మధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీరామ్ భరత్ జీ





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** దేశం సమాజం పట్ల ప్రేమ అభిమానాలు కలిగి ఉండలని ఇందుత్వ ఐక్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనిఆర్ ఎస్ ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీరామ్ భరత్ జీ అన్నారు సంఘటిత హిందూ సమాజం తోనే దేశం లోని సమస్యలు పరిష్కారం అవుతాయని, దీనికోసమే గత 100 సంవత్సరాలుగా ఆర్ ఎస్ ఎస్ పనిచేస్తుందని ఆర్ ఎస్ ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీరామ్ భరత్ జీ అన్నారు. ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం జగిత్యాలలో ప్రతిష్టిత వ్యక్తుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనం లో ప్రధాన వక్త గా పాల్గొన్న శ్రీరామ్ భరత్ జీ మాట్లాడుతూ దేశం లో ఐక్యత లేని కారణంగానే మనల్ని విదేశీయులు వందల సంవత్సరాలు పాలించాయన్నారు. మళ్ళీ మన దేశం బానిసత్వం లోకి వెళ్లకుండా ఈ దేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు డాక్టర్ హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్‌ను 100 సంవత్సరాల క్రితం స్థాపించాడన్నారు. నిత్య శాఖ ద్వారా వ్యక్తుల్లో సంస్కారాన్ని పెంచి, ఈ దేశం పట్ల సమాజం పట్ల ప్రేమ ను బాధ్యత ను పెంచే దిశగా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందన్నారు. ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఐదు విషయాల పై దేశం లో మార్పు తీసుకు రావడానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. మనదైన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని, పర్యావరణాన్ని పరి రక్షి ంచుకోవాలని, సమాజంలో సమరసతను పెంపొం దించుకోవాలని, స్వదేశీ విలువలను పాటించాలని, పౌర విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలనే విషయా లపై దేశం లో అవగాహన పెంపొందించేందుకు ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డా. శంకర్, డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం తో పాటు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# గోదావరిఖని న్యాయవాదుల నిరసనలకు డివైఎఫ్ఐ మద్దతు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలకు డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి కొంటు సాగర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 10న యువ న్యాయవాది మార్కపురి తిలక్ తన వృత్తి సంబంధిత పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ,ఆయన గన్‌మెన్ అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. యువ న్యాయవాదిపై చేయి చేసుకోవడానికి ప్రయత్నించడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. పోలీసు శాఖకు ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చట్టపరమైన విధానంలో సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, కానీ దురుసుగా ప్రవర్తించడం వల్ల ప్రజల్లో పోలీసులపై నమ్మకం దెబ్బతింటుందని ప్రశ్నించారు. సమాజానికి న్యాయస్థానం ద్వారా సేవలందించే న్యాయవాదుల పట్ల ఇలాంటి ప్రవర్తన సమంజసం కాదన్నారు. గతంలో కూడా ఇదే అధికారిపై పలుమార్లు ఫిర్యాదులు ఉన్నతాధికారులకు అందినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయవాదుల ప్రత్యక్ష పోరాటాలకు యువజన సంఘంగా మద్దతు ఇస్తూ నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనులను సందర్శించిన సర్పంచ్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జె కె యాదవ్ సందర్శించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వేసవి దృష్ట్యా కూలీలకు త్రాగునీటి సౌకర్యం అందించాలని, అవసరమైన కనీస వసతులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను కోరారు.

# దుబ్బ రాజన్న హుండీ ఆదాయం 61.36 లక్షలు

సారంగాపూర్ ప్రభాత వార్త:





మండలంలోని పెంబట్లకోనాపూర్ గ్రామం దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానం కు సంబంధించి మహాశివరాత్రి జాతర సందర్భంగా టికెట్ల ద్వారా రూ. 27,38,312=00హుండీ ద్వారా.. రూ. 21,27, 684=00 వేలంల ద్వారా రూ. 12,71, 000=00మొత్తము రూ. 61,36, 996=00 ఆదాయము వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు గతంలో కన్నా రూ. 1,43,008అధికముగా సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అనూష, వ్యవస్థా పాక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

**మెట్ పల్లి టౌన్ , ప్రభాతవార్త:** పట్టణ ప్రజల సహకారంతో మెట్ పల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిద్దామని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా గెలుపొంది తొలిసారిగా మున్సిపల్ కార్యాలయానికి బుధవారం వచ్చిన సందర్భంగా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలో శాలువాలతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పట్టణాన్ని మరింత సుందరీకరణ చేసుకోవడానికి కౌన్సిలర్లు, అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితో సాధ్యమవుతుందన్నారు. అన్ని వార్డుల్లో అవసరమైన అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలోనే మెట్ పల్లి మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకువద్దామని తెలిపారు. వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి కృషి చేస్తామన్నారు. తనను నమ్మి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని, అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎంతో నమ్మకంగా



అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యుల సహకారంతో మున్సిపల్ ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈ నాగేశ్వరరావు, కౌన్సిలర్ బత్తుల నరేష్, ఆర్వో మీర్జా అజ్మతుల్ల, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, మెప్మా టీఎంసీ సోమిడి శివకుమార్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# పురస్కారాలకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

తాహసిల్దార్ వరప్రసాద్



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** 2027 లో గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ముందస్తుగా తహసిల్దార్ వర ప్రసాద్ వివిధ శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతు జులై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమయం ఉన్నందున ఇబ్రహీంపట్నం లోని గోదావరి పుష్కర ఘాట్లను ఆధ్యాత్మిక తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని, పుష్కరాలపై కలిసి చేపట్టిన ప్రాథమిక సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పుష్కర ఘాట్లకు వచ్చే వారికి ఎలాంటి అవాంతరాలు లేకుండా లింకు రోడ్లు, ఇతర వసతులు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంత మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ అంశాలను ఘాట్లు, రోడ్లు, సానిటేషన్ పైప్ లైన్లు ఈ అంశాల వారిగా సంబంధిత అధికారులు సమ తదితరులు పాల్గొన్నారు.

# శంఖు చక్ర నామాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయి

పెద్దకాపర్తిలో తిరుమలనాథ స్వామి ఆలయంపై శంఖు చక్రాల ప్రతిష్ఠ

శంఖు చక్రాల వితరణ చేసిన సర్పంచ్ కాటం వెంకటేశం దంపతులు



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి ఆలయంపై శంకు చక్రాల ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం పద్మ దంపతులు సొంత డబ్బులతో ప్రత్యేకంగా శంకు చక్రాలను తయారు చేయించి ఆలయానికి సమర్పించారు. బుధవారం ఆలయంలో అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలతో పాటు శాస్త్రోక్తంగా శంఖు చక్రాల ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం హోమం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ఒర్సు రాజ్ కుమార్ దంపతులతో పాటు పలువురు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి



ఆశీస్సులు అందజేసి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటం వెంకటేశం మాట్లాడుతూ శంఖు చక్రాలు వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకలని, ఆలయ గోపురంపై వాటి ప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని అన్నారు. భక్తులు దర్శించుకునే ప్రతి సందర్భంలో దేవునిపై నమ్మకం, భక్తి, సత్సంకల్పాలు బలపడతాయని పేర్కొన్నారు. శంఖు చక్రాల ప్రతిష్ఠతో ఆలయానికి కొత్త శోభ వచ్చిందని, గ్రామంలో భక్తి పరంపర మరింత బలపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు సాగర్ల భానుశ్రీ భిక్షం, ఆవుల సుందరయ్య, అందే అండాలు రాములు, జోగు సురేష్, మాజీ ఎంపీటీసీ ముద్దసాని నీత వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ ఒర్సు సైదులు, దేవస్థానం డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ, నరసింహ, చలమల్ల మసూద్ రెడ్డి, జిల్లా నరసింహ, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, సాగర్ల నవ్య శ్రీ, నాగరాజు, మర్రి హరీష్ రెడ్డి, జిల్లా ప్రశాంత్, ఏదుళ్ల అజిత్ రెడ్డి, తెల్సూరి సైదులు, నూతి వెంకటేశం, డాక్టర్ కిరణ్, నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మైనర్లకు బైకులు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై నవీన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ద్విచక్ర వాహనాలపై ఆకతాయిలుగా తిరుగుతున్న వ్యక్తులను, మైనర్లు నడుపుతున్న వాహనాలతో పాటు పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ లూ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. వాహనాలపై ఆకతాయిలుగా తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు.

## కౌన్సిలర్ గా గెలిచిన మాసుల ప్రవీణ్

ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం



**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచిన టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సంజీవ్ మాట్లాడుతూ.... తోటి మిత్రుడు విలేకరి కౌన్సిలర్ గా గెలిచినందుకు అభినందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రజా సమస్యల పట్ల ప్రజలకు తక్షణమే న్యాయం చేసే విధంగా అందుబాటులో ఉండి సహాయం అందించాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ ప్రవీణ్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వంతో మాట్లాడి సంక్షేమం, అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెన్షన్లు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బొసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్, బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏనమేని గణేష్, ఎండి అబిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలి

**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి .18** బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5,54,347 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 2 లక్షల 41 వేల 39 మంది రైతులు మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తక్కిన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకుగాను రైతులకు అవగాహన కల్పించాలని, మీసేవ లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ది పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు శ్రవణ్, మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## సిరిసిల్ల వార్త

## ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: పట్టణంలోని సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి మాట్లాడుతూ విద్యార్థినులు చదువును కష్టపడుతూ కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు .ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష ్య సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. గత విద్యా సంవత్సరం పరీక్షా ఫలితాలలో కళాశాల విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు రావడం జరిగిందన్నారు. అదే స్పూర్తితో ఈ సంవత్సరం విద్యార్థినులు మంచి మార్కులు తెచ్చి కళాశాల పేరును, తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు . అనంతరం



కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మురళీ, సీతారాము, సునీత,ఆఫ్రోజ్ సుల్తానా, శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్, నవీన్ రెడ్డి, జబీఉల్లా, సునీత, గంగరాజు, షాహిదా, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలల్ జయంతి వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త



మండల కేంద్రము లో ఎంపిడిఓ కార్యాలయంలో బంజారా సంఘం నాయకులు సేవలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో జడ్పీ సీఈవో వినోద్, డాక్టర్ చందర్, ఎంపిడిఓ లచ్చాలు, బిఆర్ఎస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్ రావు, బాల్ రెడ్డి, బంజారా మండల అధ్యక్షులు లకవాత్ నరసిములు, ఉపాధ్యక్షులు సంజీవ్ నాయక్, సర్పంచ్ రాజు నాయక్, సరిత రవి నాయక్, గురు బాబు, సేవాళాల్ తండా, ప్రజా ప్రతి నిధులు నాయకులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేట లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో బుధవారము ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం సౌజన్యంతో శిబిరాన్ని ప్రారంభించగా ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. సామాజిక సేవలో భాగంగా ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో శిబిరంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ శిబిరం పురస్కరించుకొని గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలన పై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాక ధర్మపురి, ప్రభాకర్, ఉపసర్పంచ్ అమిద్ ఫాషా, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు అధ్యాపక, అధ్యాపకేతర బృందము తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు శానిటైజర్ల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం శానిటైజర్లు పంపిణీ చేశారు. పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల శానిటైజర్లు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల రాజు పాలకవర్గ సభ్యులు గుండ్లే తిరుపతి, గాడిచర్ల రాకేష్, అవునూరి కృష్ణ, గాధం శ్రీ విద్య తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా 118 వ గణపతి పూర్వక అథర్వ శీర్ష సహస్ర అభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



లోక శాంతి కై అన్యోన్య బ్రాహ్మణ118 వ గణపతి పూర్వక శీర్ష సహస్ర అభిషేకం బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే టి పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుజయం సంకల్పం మేరకు మండల కేంద్రంలోని శ్రీ దత్త సాయి ఫంక్షన్ హాల్లో అభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రీ భద్రావతి, చంద్రపూర్ లో వెలసిన గావురాల గణేషుని వద్ద 117 వ గణపతి సహస్రం చేసి మండల కేంద్రంలో 118 వ సహస్రం నిర్వహించారు. అనొన్య బ్రాహ్మణ సహాయం తో లోక శాంతి కై జరిగిన అభిషేకం లో శ్రీ ఉలెంగ రాజేశ్వర శర్మ, రాచర్ల రవి చంద్ర, దేశముఖ్ సచిన్, పనకంటి సుభాష్, దామెర సత్యనారాయణ లతోపాటు పలువురు వేద పండితులు అభిషేకంలో పాల్గొన్నారు. లోక శాంతి కై కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిషేక కార్యక్రమంలో వేద పండితులతో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఘనంగా 118 వ గణపతి పూర్వక అథర్వ శీర్ష సహస్ర అభిషేకంగంభీరావుపేట, ప్రభాతవార్త: లోక శాంతి కై అన్యోన్య బ్రాహ్మణ118 వ గణపతి పూర్వక శీర్ష సహస్ర అభిషేకం బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే టి పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుజయం సంకల్పం మేరకు మండల కేంద్రంలోని శ్రీ దత్త సాయి ఫంక్షన్ హాల్లో అభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రీ భద్రావతి, చంద్రపూర్ లో వెలసిన గావురాల గణేషుని వద్ద 117 వ గణపతి సహస్రం చేసి మండల కేంద్రంలో 118 వ సహస్రం నిర్వహించారు. అనొన్య బ్రాహ్మణ సహాయం తో లోక శాంతి కై జరిగిన అభిషేకం లో శ్రీ ఉలెంగ రాజేశ్వర శర్మ, రాచర్ల రవి చంద్ర, దేశముఖ్ సచిన్, పనకంటి సుభాష్, దామెర సత్యనారాయణ లతోపాటు పలువురు వేద పండితులు అభిషేకంలో పాల్గొన్నారు. లోక శాంతి కై కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిషేక కార్యక్రమంలో వేద పండితులతో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరత నివారణకు చర్యలు.సర్పంచ్ రచన

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ సర్పంచ్ గడ్డం రచన చోటు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి కొరత నివారణకు చర్యలు చేపట్టారు.గ్రామ పంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథ నీళ్ళు రాని సమయంలో శాశ్వత పరిష్కారం కోసం మిషన్ భగీరథ ట్యాంకులలో నీళ్లను నింపి ప్రజలకు యధావిధిగా అందించాలని బోరు మోటార్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వీరి వెంట మిషన్ భగీరథ ఏఈ, ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్, వార్డు సభ్యులు మాందాటి శారద, వడ్డపల్లి రాజు, గాలి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## దహన,సంస్కారాలకు మాజీ ఉప సర్పంచ్ ఆర్థిక సాయం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ కెసిఆర్ నగర్ లో వేముల నాగేష్ అనే వ్యక్తి కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు.నాగేష్ కుటుంబ దీనస్థితిని మాజీ ఉపసర్పంచ్ అలవాల సాయిరాం తెలుసుకొని తన వంతు 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి దాతల సాయంతో దహన సంస్కారాలకు విరాళాలు సేకరించి పేద కుటుంబానికి అండగా నిలిచారు. నగేష్ కు ముగ్గురు కూతుర్లు, భార్య ఉన్నారు. మానవత దృక్పథంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచి తోడ్పాటున అందించిన మాజీ ఉపసర్పంచ్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ కు సత్కారం



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జిందం కళ చక్రపాణి లను ఇందిరమ్మ కాలనీ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సత్కారం చేసిన బిఆర్ఎస్ నేతలకు మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు..

## ప్రమాదాలకు పిలుపు గూడెం మలుపు

ముస్తాబాద్ ప్రభాతవార్త



గూడెం గ్రామ మూల మలుపు అతి ప్రమాదకరమైన మలుపు ఈ మలుపు వద్ద తరుచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు.అయినా ఈ మలుపును సవరించడం లేదు,ఇదే మూల మలుపు మీద ఇండియన్ ఆయిల్ బంక్ నిర్వహించడం వలన చాలా ప్రమాదాలు జరిగి చాలా మంది ప్రయాణీకులు తమ ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ప్రయాణీకులు వాపోతున్నారు.ఉదయం జరిగిన కారు ప్రమాదం లో కారు దూసుకెళ్లి కాలువలో పడింది.ఇదే కాలువలో గతము లో బైక్ దూసుకెళ్లి అవునూర్ కి చెందిన వ్యక్తి మృతి చెందడం జరిగింది.ఎంతో మంది ప్రాణాలు కొల్పుతున్న ఈ మూల మలుపు పై శ్రద్ధ తీసుకోవడం లేదు.ఇక నైనా దీనిపై చర్యలు తీసుకొని ఈ మూలను సవరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మహిళలకు సామాజిక భద్రత కోసం కృషి చేయాలి

## స్టేట్ సెర్ప్ జెండర్ ప్రాజెక్టు డైరెక్టర్ జమున

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

ఈ ఆధునిక దేశంలో మహిళలు ఇంకా వివక్షను ఎదుర్కొవడం జరుగుతుందని, వారికీ సరియైన గుర్తింపు లభించడం లేదని అందుకోసం మహిళల కోసం, వారి హక్కుల కోసం, వారి రక్షణ కోసం సెర్ప్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మండల, గ్రామ మహిళ సమాఖ్య ల ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో జెండర్ సఖీ కమిటీ ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని స్టేట్ సెర్ప్ జెండర్ డైరెక్టర్ జెమున తెలిపారు.జగిత్యాల జిల్లా కేంద్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల సమాఖ్య పదధికారులకు, సోషల్ యాక్షన్ సభ్యులకు మరియు ఏపియం లకు జెండర్ రిసోర్స్ సెంటర్ నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహిళలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలు, వేధింపుల పట్ల వారికీ అండగా ఉండుటకు మహిళ సమాఖ్య ల ద్వారా వారికీ తోడుగా ఉండేలా, ముఖ్యగా గృహ హింస, వరకట్న వేధింపులు, ఈవ్ టీజింగ్, అత్యాచారాలు, అక్రమ రవాణా తదితర అంశాలు ఎదురైనప్పుడు బాధితులకు సత్వరా న్యాయం జరిగేలా, అలాంటి అన్యాయాలు జరగకుండా జెండర్ కమిటీ సభ్యులు చూడాలని, స్థానిక సంస్థల సహకారం అంటే పోలీసు వారితో, న్యాయ సలహాలు తదితరుల సహకారంతో బాధితులకు అండగా ఉండాలని, న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరణ్ మాట్లాడుతు జిల్లా లో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో, 18 మండలాల్లో మండల సమాఖ్యల ద్వారా జెండర్ రిసోర్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు అండగా ఉండేలా చూడటం జరిగుతుందని



అన్నారు.సెర్ప్ ఎపిడి పి.సునీత మాట్లాడుతు జగిత్యాల జిల్లా లో ఇప్పటికే మహిళలకు సమస్యలు ఉంటే జిల్లా, మండల సమాఖ్య లో ఉన్న జెండర్ కమిటీ ల ద్వారా పరిష్కారర చూసేలా చేయడం జరిగిందని అన్నారు.సెర్ప్ జెండర్ ప్రాజెక్ట అధికారి లింగయ్య గౌడ్ మాట్లాడుతు జెండర్ కమిటీ కోసం ప్రతి మండలంలో కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అట్టి కార్యాలయం లో చార్టులు, బోర్డులు, రికార్డులు ఏర్పాటు చేసి సమస్యలు వచ్చి నప్పుడు అందులో నమోదు చేసి ఎప్పటికప్పుడు పరిష్కారం చూసేలా చేయడం, అందుకోసం సెర్ప్ ద్వారా ప్రత్యేక శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ డిపియం రమేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఎన్. ఆమనీ, కోశాధికారి సి. హెచ్. హరిత, జిల్లా ఐబీ హేచ్.డి. ఎపియం గంగాధర్, ఎల్. హెచ్ ఎపియం త్రివేణి, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి ఎపియం లు సమత, రాజయ్య, ప్రవీణ్, మూడు మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, కార్యదర్శి, కోశాధికారులు, జెండర్ కమిటీ సభ్యులు, జిల్లా సమాఖ్య సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వం మహిళ డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి కార్డు మేళా

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము ద్వారా ఉపాధి కల్పన కార్డ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కల్పన అధికారి బి. సత్యమ్మ, ఉపాధి కల్పనా కార్డ్ యొక్క ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. ఈ కార్డు కొరకు ముందుగా అప్లై చేసుకున్నవారికి కలిగే సీనియారిటీ, స్థానికతకు ఉన్న ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఉపాధి కల్పన కార్యాలయము నిర్వహించే ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు తమ వృత్తి మార్గాన్ని ప్రణాళికాబద్ధంగా రూపొందించుకొని కోరుకున్న లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సాహప రిచారు.ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ లైన శ్రీమతి ప్రసన్న, సదానందం ప్రయోగాత్మకంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యాలయం ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్



చేయబడును ప్రతి ఒక్కరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. చంద్రయ్య , క్యారియర్ గైడెన్స్ కోఆర్డినేటర్ జి.నీరజ, మెంటార్ జి. తిరుపతి,డా. జి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను 100శాతం గ్రౌండ్ చేయాలి


**-నిర్మాణాల్లో వేగం పెంచాలి**

**-అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**

**-అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఇందిరమ్మ ఇల్లు 100 శాతం గ్రౌండింగ్ చేసి నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ బి రాజగోపాల్ పేర్కొన్నారు...ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారుజగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్.. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ మరియు రూరల్ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు.ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీటి కొరత ఉంటే తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. మోటార్లు, పైప్‌లైన్లు తదితర సదుపాయాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం (ఇ జి ఎస్):ఆమోదించబడిన పనుల స్థితి, గ్రౌండింగ్ పురోగతి మరియు కూలీలకు చెల్లింపుల వివరాలు సమీక్షించబడ్డాయి. పనులను వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామపంచాయతీల్లో పన్నుల వసూళ్లను శాతాల వారీగా సమీక్షించి, లక్ష్యాలకు అనుగుణంగా వసూళ్లు పెంచాలని సూచించారు. పెండింగ్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వసూళ్లలో నిరక్ష్యంల్ల ఉండకూడదని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, డి ఆర్ డి వో రఘువరన్, డిపివో మదన్ మోహన్, సంబంధిత శాఖల ఈ ఈ లు, డి ఈ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడివోలు, ఏ ఈలు, ఎంపివోలు, క్లస్టర్ ఇంచార్జి లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# జగిత్యాల వార్త

## జగిత్యాల జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో స్కూల్జొపిక్స్2026 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**




జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 6 ,7 మరియు 8 తేదీ లలో స్కూల్జొపిక్స్ పేరిట నిర్వహించిన వార్షిక క్రీడా మహోత్సవం 2026 యొక్క బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు., ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల క్రీడా ప్రతిభతో, హర్షధ్వానాలతో క్రీడా వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఈఓ చంద్రకళ, స్తానిక 50వ వార్డు కౌన్సిలర్ మూలస్థం లావణ్య మహేష్,స్కూల్ డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా లీనివీ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరకమానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న కృషిని ప్రశంసించారు. కౌన్సిలర్ మూలస్థం లావణ్య మహేష్ మాట్లాడుతూ, “నేను ఒకప్పుడు ఈ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేయాలని అనుకున్నాను. కానీ ఈ రోజు అదే పాఠశాలకు ముఖ్య అతిథిగా రావడం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ ఎంతో అభినందనీయం” అని అన్నారు.పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**





పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, కాళీ ఉపాసకులు, పరమ పూజ్యులు శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ పరమహంస చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి స్మరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస తన బోధనలతో ఎంతోమందిని ప్రభావితం చేసి జ్ఞానాన్ని , జీవన మార్గాన్ని నిర్దేశించారని, ప్రతి జీవిలో దేవుడు ఉంటాడని మానవసేవయే మాధవసేవ అని, మతం ఏదైనా విశ్వాసంతో కూడిన భక్తి సత్ఫలితాలను అందిస్తుందని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి రామకృష్ణ పరమహంస అని పేర్కొన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యుడైన స్వామి వివేకానందుడు తన గురువు యొక్క బోధనలను ప్రపంచానికి చాటాలని పశ్చిమ దేశాలకు ప్రయాణం చేసి భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశాడని తెలిపినారు. అనంతరం ఇటీవల శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ మరియు అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నమ్మకాన్ని ఒమ్ము చేయం

## -మేయర్ శ్రీనివాస్



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ నగరపాలక సంస్థను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని మేయర్ కోలగని శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ 66వ డివిజన్‌లో రూ.13.5 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ వంగల పవన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ బాధ్యతలను తమపై ఉంచిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని, బాధ్యతాయుతంగా పని చేస్తామని చెప్పారు. ప్రతి వారంలో ఒక రోజు తాను స్వయంగా డివిజన్‌లలో పర్యటించి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నగర అభివృద్ధి విషయంలో పట్టణ ప్రముఖులు, ప్రజల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి పరచాలని సంకల్పించామని, గతం కంటే మెరుగైన స్థాయికి కరీంనగర్‌ను తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా శ్రమిస్తామని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని, రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణను సమర్థంగా అమలు చేస్తామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏషియన్ పెయింట్స్ గోదాం ఎదుట ఓనర్స్ డ్రైవర్ల సమ్మె

## -డ్రైవర్లపైన యజమాన్యం శ్రమ దోపిడీ

## -సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి

**మానకొండూర్ , ప్రభాతవార్త:**



సదాశివపల్లి లోని ఏసియన్ పెయింట్ గోదాం ఎదుట జిల్లా పెయింట్ ఏజెన్సీ ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సమ్మె చేపట్టారు. సిఐటియుజిల్లా సహాయ కార్యదర్శి,పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి పాల్గొని మాట్లాడుతూ 15 రోజులు ముందు ఏషియన్ పెయింట్ మేనేజర్‌కి డిమాండ్ల నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు.నోటీస్ తీసుకోకుండా చించి వేశారు. కార్మికులను,వాహనాలు పెట్టి 7సమ్మె విచ్చిన ప్రయత్నం చేస్తున్నారని దిన్ని నిరసిస్తూ ఏషియన్ పెయింట్ ఓనర్స్ డ్రైవర్స్ సమ్మెలోకి వెళ్లారు. యాజమాన్యం పోటీ కార్మికులు ఇతర వాహనాలను లోడింగ్ అన్లోడింగ్ చేయడానికి వాహనాలను సమకూరుస్తున్నారు ఆలోచన విరమించి చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయాలన్నారు. లోడింగ్ లో ఒక పీసు కు రూ.10 అన్ లోడింగ్ రూ.10 రూపాయలు రూట్ రూ.70 కి.మీకు రూ .1100 కిరాయి ఒక టన్ను కు రూ.70 కిలోమీటర్ల నుండి 150 కిలోమీటర్లు రూ.1630 రూపాయలు ఇవ్వాలన్నారు . ఒక టన్ను 150 నుండి 200 కిలోమీటర్ల వరకు రూ.2100 కిరాయి చెల్లించాలి, 3.5 టన్ను వాహనాల లిమిట్ ఉండాలన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్ కు యజమాని ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేసారు. లోడింగ్ కు హెల్పర్ను సమకూర్చాలన్నారు . తమ డిమాండ్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కామల్ల మహిపాల్, కార్యదర్శి కీసర మల్లేశం ,కోశాధికారి ఉత్తమల్ల వెంకటేష్ ,ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి ,సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, కమిటీ సభ్యులు కొత్తకొండ మహేష్ రమేష్ భాస్కర్ రాజశేఖర్, కళాధర్ ,అరుణ్, సంజీవ్, రమేష్, రాకేష్ ,విజయ్ పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలకు ఆర్థిక ఉపాధి

## -హర్షం వ్యక్తం చేస్తున్న ముల్కనూర్ మహిళలు

## -హార్వెస్ట్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ వారి చేయూత



**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామం లో హార్వెస్ట్ మినిస్ట్రీస్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ కాలేబ్ రాయపాటి వారి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక సాధికారతతో బాటు ఉపాధి భరోసా కల్పిస్తున్నట్లు దోర్నా కుట్టు మిషన్ సెంటర్ నిర్వాహకులు పాస్టర్ కే ఆశీర్వాదం అంటున్నారు. వీరు మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రత్యేకంగా ముల్కనూర్ మహిళల కోసం ఏర్పాటు చేసి పదిమంది మహిళలకు శిక్షణ గత వారం రోజుల నుండి ఇప్పిస్తున్నామని, ఈ శిక్షణ ప్రోగ్రాం దాదాపు మూడు నుండి నెలల వరకు నేర్పడం, కొనసాగుతుందని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన అనంతరం మహిళలకు అర్హత సర్టిఫికెట్ తో బాటుగా కుట్టు మిషన్ కూడా ఇవ్వడం జరుగుతుందని పాస్టర్ ఆశీర్వాదం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుట్టు శిక్షణ కార్యక్రమం మహిళలకు స్వయం ఉపాధి కలిగి ఆదాయం సమకూరుతుందని, ఈ శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉంటుందని హార్వెస్ట్ మినిస్ట్రీస్ ప్రతినిధి గా క్రిస్ట్ ఫెలోషిప్ చర్చ్ పాస్టర్ కే ఆశీర్వాదం తెలియజేశారు. కుట్టు శిక్షణలో పాల్గొన్న మహిళలు తమకు అందుబాటులో ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# విమర్శలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

## - చల్మెడ లక్ష్మి నరసింహారావు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బిఆర్ఎస్‌పై విమర్శలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. వేములవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిసారి పెండింగ్ పనులను గాడిలో పెడుతు న్నామని చెప్పడం తప్ప, గత రెండున్నర ఏళ్లుగా ప్రభుత్వం కొత్తగా ఏం పూర్తి చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



వేములవాడలో 100 పడకల ఆసుపత్రి కట్టినా, గుడి చెరువు కోసం 35 ఎకరాల భూమి సేకరించి, కట్ట సుందీకరణ చేసిన, మిడ్ మానేరు నుంచి పైపులైన్ వేసినా ఇవ్వన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినవేనని గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.150 కోట్లు వెచ్చించామని చెబుతున్న మాటల్లో వాస్తవమెంత అని ప్రశ్నిస్తూ, బిఆర్ఎస్ నుంచి గెలిచిన వారికే వైస్ చైర్మన్ పదవి ఎందుకు ఇచ్చారో ఎమ్మెల్యే చెప్పాల న్నారు. ఇకనైనా పాత పనులపై విమర్శలు ఆపి, కొత్త అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని హితవు పలికారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ వార్త

## జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**




జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ సమావేశానికి హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ నదులపై చెక్ డ్యాములు నిర్మించినచోట భద్రత దృశ్య డ్యాముకు ఎగువన, దిగువన 300 మీటర్ల వరకు ఇసుక తోడడం నిషేధమని, అధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశాన్ని పర్యవేక్షించాలన్నారు. జిల్లా పరిధిలోని నదీ ప్రవాహాలకు సంబంధించి సరిహద్దులను పక్కాగా గుర్తించాలని, రికార్డు చేయాలని సూచించారు. ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్.డబ్ల్యూ.ఎస్, టిజిఎండిసి, పోలీస్ అధికారులు సమన్వయంతో ఇసుక రీచ్ లను తనిఖీ చేయాలని అన్నారు. మనఇసుక వాహనం ఆన్లైన్ పోర్టల్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపు పై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిడి శ్యాంప్రసాద్ నాయక్, డిపిఒ జగదీశ్వర్, జిల్లా జియాలజిస్ట్ ప్రసన్న, డిఈఈ రాజేందర్, డిప్యూటీ డిఈ వేణుగోపాల్, మైండ్స్ ఏడి రాఘవరెడ్డి, టీజీఎండిసి పిడి శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ రవి, ఆర్ఓ కనుక జ్యోతి పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన రైతు పిల్లి తిరుపతి మంగళవారం రోజున ఆన్లైన్ లో రెండు యూరియా బస్తాలు బుక్ చేసుకున్నాడు. బుక్ అయిన యూరియా బస్తాలు తనకు కాకుండా వేరే వాళ్లకు ఇచ్చినట్లు ఆప్ లో కనపడిన పర్చేస్ అనే విషయం పై వ్యవసాయ అధికారి (ఏఓ)ని వివరణ కోరుటకు ఫోన్ ద్వారా అడగగా సదరు రైతుతో అమర్యాదగా అన్ని మూసుకొని నేను చెప్పింది విను అని మాట్లాడిన వైనం తనను మానసికంగా బాధకు గురి చేసిందని పిల్లి తిరుపతి తెలుపగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించి వారి సమస్యలు తెలుసుకొని వారికి న్యాయం చేయవలసిన అధికారి రైతును ఈ విధంగా బెదిరించడం, అమర్యాదగా మాట్లాడటం మండల బీజేపీ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇట్టి తతంగంపై వెంటనే విచారణ జరిపి మండల వ్యవసాయ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కు బుధవారం రోజున ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లి తిరుపతి, బుద్దార్తి మహేందర్, జంగ శ్రీనివాస్ రెడ్డి, గూళ్ళ సంతోష్, పడాల శ్రీనివాస్ పెండ్యాల రాజేందర్, సిద్దెంకి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 28వరకు పన్నుల వసూళ్లు పూర్తి చేయండి..

మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్





**జమ్మికుంటప్రుహుజురాబాద్, ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిపన్ను, నల్లపన్ను వసూళ్ల వేగవంతం చేయాలని, ఈ నెల 28వరకు పన్నుల వసూళ్లు నూటికి నూరు పూర్తికావాలని కమీషనర్ మహ్మద్ అయాజ్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ అధికారులకు, సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటిస్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం ఈ నెల 28వరకు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటి నుండి 5వస్థానంలో నిలిచిందని, ఈ నెల 28వరకు కష్టపడితే పన్నుల వసూళ్లు పూర్తి చేయవచ్చాన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్ల ఇంటి పన్నులు వసూలు చేసి, మూడు కోట్ల నిధులు సాదించామని, ఈ ఆర్థిక సంవత్సరం నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసి మరికొన్ని నిధులు సమకూర్చుకోవాలన్నారు. గతంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది సహాకారంతో పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచామని ఆయన అన్నారు. పన్నుల వసూళ్లలో సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పన్నుల వసూళ్లలో మొదటి వార్డు ఆఫీసర్ నూటికి నూరు శాతం పూర్తి చేసినందున ఆయనను కమీషనర్ మహ్మద్ అయాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎఈ వికాస్, జెఏవో రాజశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్‌కుమార్, దీపిక, రెవెన్యూ అధికారి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్‌లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన అడిషనల్ కలెక్టర్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డును బుధవారం హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అడిషనల్ కలెక్టర్‌ను శాలువతో సన్మానించారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ కలెక్టర్ తెలిపారు. మార్కెట్ యార్డులో రూ. 79 లక్షల 50 వేల నిధులతో నిర్మించే నూతన కార్యాలయ భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, మార్కెట్ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, కిన్నెర కృష్ణమూర్తి, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో పాల్గొని దేశానికి పేరు తీసుకురావాలి

-- ఎస్ఐ మధు



**కమలాపూర్, ప్రభాత వార్త:** యువత క్రీడలలో పాల్గొని దేశానికి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఎస్ఐ మధు సూచించారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో గాజుల రమేష్ (చిన్న) స్పాన్సర్స్ తో నిర్వహిస్తున్న జిపిఎల్ టోర్నమెంట్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, స్థానిక ఎస్ఐ మధు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, క్రీడలలో పాల్గొనడం ద్వారా యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండగలరని పేర్కొన్నారు. డ్రగ్స్ వద్దు - గ్రౌండ్ ముద్దు అనే కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనకు మద్దతుగా ఈ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలుపుతూ యువత మత్తు పదార్థాల విషయంలో పెడదారి పట్టకుండా క్రీడలలో పాల్గొని దేశానికి, కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎస్ఐ మధు మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రీడలలో పాల్గొని దేశానికి, సమాజానికి ఉపయోగపడాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీస్ శాఖ తమ వంతు కృషి చేస్తుందని, యువత కూడా డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండవు చరన్ పటేల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, రాజగొల్ల రాజు, అనిల్, వెంగళ శివానందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబంపై పోలీసుల అనుచిత ప్రవర్తన

-- డీజీపీకి ఫిర్యాదు



**జమ్మికుంటప్రుహుజురాబాద్, ప్రభాత వార్త:** వీణవంక సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై బుధవారం రాష్ట్ర డీజీపీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. జాతరలో దర్శనం చేసుకునే సమయంలో కరీంనగర్ సిపి గౌస్ ఆలం, హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణలు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని ఎమ్మెల్యే ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేసిన సదరు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రకృతి వ్యవసాయ వల్ల నేల ఆరోగ్యంగా ఉంటుంది..

ప్రాజెక్టు కో ఆర్డినేటర్

**జమ్మికుంటప్రుహుజురాబాద్, ప్రభాతవార్త:** రైతులు సారవంతమైన పంట పండిం చాలని నేలను, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ వల్ల నేల ఆరోగ్యంగా, పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 20లీటర్ల అగ్ని అస్త్రం తయారు చేసి దాని ఉపయోగాలను రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయంలోని పద్దతులను వివరించి, రైతులు ప్రకృతి వ్యవసాయ చేయడానికి ఆసక్తి చేపాలని దాని వల్ల నేల ఆరోగ్యంగా, పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని, రైతులకు పెట్టుబడి తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్ట్ కో ఆర్డినేటర్ దాట్ల రమాదేవితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడి చదివి... ఉత్తమ ఫలితాలు సాధించాలి

-- ప్రిన్సిపాల్ రాజిరెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులచే వీడ్కోలు సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఇంటర్ విద్యా కీలకమన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని అర్థం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసి, ప్రయోజకులుగా తయారై సమాజములో తల్లిదండ్రులు తద్వారా ఉపాధ్యాయులు కీర్తిని చాటాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. దీనికి ముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, సత్యం, జి. శ్రీనివాస్ లతో పాటు గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు భాస్కర్, శైలజ, శోభన్ బాబు, సుమలత, కరుణ, రవీందర్, స్వప్న లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఆరె వాడలో శివాజీ జయంతికి ఏర్పాట్లు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 19వ తేది గురువారం రోజున చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను హుజురాబాద్ పట్టణంలోని ఆరె వాడలో ఏర్పాటు చేసినట్లు జయంతోత్సవ కమిటి నాయకులు భూసారపు శంకర్, బాపూరావు తెలిపారు. ఈ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహం వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు, జయంతోత్సవం పూర్తయిన తర్వాత ప్రజలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడుతూవిద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక మైన దశ లకు, స్టూడెంట్స్ భవిష్యత్తుపై సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత దుర అలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. తద్వారా తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. తాను ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీకి అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. హై స్కూల్ కు పక్కా భవనం నిర్మిస్తున్నట్టు, త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కాలేజీకి సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని, రూ .15 కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ




విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదువులు చదివిన ఫ్యాకల్టీ ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్, డిఐఈఓ, కౌన్సిలర్లు , ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరిన న్యాయవాదుల విధుల బహిష్కరణ

## -సీఐకు వ్యతిరేకంగా నినాదాలు

గోదావరిఖని,ప్రభాతవార్త:

ఈ నెల 10 న గోదావరిఖని న్యాయవాది తిలక్ పై దాడి చేసి ,న్యాయవాదులను దూషించిన సీఐ ఇంద్రసేన రెడ్డి ,గన్ మెన్ ప్రవీణ్ ల పై పోలీస్ ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖని మున్సిఫ్ కోర్ట్ ఎదుట బుధవారం న్యాయవాదులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తౌటం సతీష్,సిరిగా సంజయ్ కుమార్ ,మాజీ అధ్యక్షురాలు చందాల శైలజ మాట్లాడుతూ... .న్యాయవాదులపై సీఐ వైఖరి దారుణమని, న్యాయ వాదులను దూషించిన సీఐ, దాడిచేసిన గన్‌మెన్ లను సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు.గతంలో న్యాయవాదులపై సీఐ ఇంద్రసేనారెడ్డి






అనేకమార్లు ఇదే ఒరవడి కొనసాగించిన పోలీసు ఉన్నతా ది .కారులు ఎలాంటి చర్య లు తీసుకోలేదని వాపోయారు. సి ఐ వైఖరిపై ఇటీవల రామ గుండం సీపీకి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు వినతిపత్రం సమర్పించిన ఎలాంటి చర్య ఇంతవరకు తీసుకోలేదని వారు వాపోయారు. కాగా పోలీసుల వైఖరి నిరసిస్తూ న్యాయవాదుల చేస్తున్న విధుల బహిష్కరణ బుధవారం నాటికి ఐదోవ రోజుకు చేరుకుంది.

# యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

## సమాచార హక్కు చట్టం అమలులో వైఫల్యాలను పరిష్కరించాలని ఆర్టీఐ ఫోరం వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస రావు, దేశాల భూపాల్, మోహసిన ఫర్వీన్, బైరెడ్డి అయోధ్య రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం గోదావరిఖనిలోని సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. స్టేట్ కో కన్వీనర్ సోమ వెంకటేశ్వర్లు, మహిళా స్టేట్ కోకన్వీనర్ సోమ లక్ష్మి ్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెద్దపల్లి జిల్లా, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం 2005 అమలు తీరులో ఎదురవుతున్న తీవ్ర ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార కమిషనర్లకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల వివరాల బోర్డులు లేకపోవడం, 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వకపోవడం, అప్పీళ్లు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, రికార్డులను డిజిటలైజేషన్ చేయాలని, సెక్షన్ 4 కింద స్వచ్ఛంద ప్రకటనలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జె.చక్రధర్ రెడ్డి, కో కన్వీనర్ ఆరెల్లి మల్లేష్, ఎం.రాజేశం, వొల్లె తిరుపతి, ఎస్.నాగేశ్వర్, జి.సురేష్, ఎండి.తాజుద్దీన్ బాబా, జి. చిరంజీవి, జి. చంద్రమోళి, పి. రాజ్ కుమార్, కె. గుణకరం తదితరులున్నారు.

# ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీకి టిఆర్ఎస్ (డి )పార్టీ సిద్ధం

## పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ వెల్లడి

గోదావరిఖని ,ప్రభాత వార్త:




రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాల్లో పోటీ చేయడానికి తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ సిద్ధంగా ఉన్నదని రామగుండం నియోజకవర్గం అంతర్గా మండలంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ అన్నారు తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పోటీ చేసే అభ్యర్థులందరికీ బి.ఫాం,ఏ. ఫామ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ గుర్తు టెలిఫోన్ అని ఈ టెలిఫోన్ గుర్తు పై అభ్యర్థులు పోటీ చేస్తారని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ తరుపున ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు 9491404333 శంకర్ గౌడ్‌ను సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఈదునూరి నర్సింగ్ పార్టీ మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప , పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మారముళ్ల మల్లన్న, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కండె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



# మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ ఎన్నిక గాక బుధవారం బిరుదు నివాసంలో ఆయనను మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ ఫారూఖ్ ,రఫిక్,మెబిన్ తదితరులు ఘనంగా శాలువాతో సన్మానించి బొకే ను అందజేశారు. సందర్భంగా నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# సిఐకి నోటీసులు జారీ చేసిన కోర్టు

గోదావరిఖని,ప్రభాతవార్త:

గోదావరిఖని వన్ టౌన్ సిఐ , గన్ మెన్ పై చర్యలు తీసుకోవాలని బాధిత న్యాయవాది మార్కాపురి తిలక్ గోదావరిఖని మున్సిఫ్ కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కంప్లైంట్ పై వాంగ్మూలం రికార్డ్ చేసిన రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ వెంకటేష్ ధ్రువ సిఐ తోపాటు గన్ మెన్ ప్రవీణ్ లకు నోటీసులు జారీ చేసి కేసును ఈనెల 20 వ తారీకు వాయిదా వేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు ఎరుకల ప్రదీప్ కుమార్ ,ముచ్చకుర్తి కుమార్, గోపాల్ రెడ్డి ,పంగ శంకర్ ,రాజ్ కుమార్ ,శ్రీలత ,సభ తబస్సుమ్, సీనియర్ న్యాయవాదులు పెట్టం శ్రీనివాస్ ,కోసాన శ్రీనివాస్, గుల్ల రమేష్, కిషన్ రావు, రామటెంకి శ్రీనివాస్ ,దుండే మల్లేష్ ,అసంపల్లి రవీందర్ ,సంతోష్ ,విక్రమ్ సింగ్ కిరణ్ ,శ్రీకాంత్, వెంకటేష్ శ్యాంసుందర్ ,పుట్ట అంజలి, స్రవంతి ,సౌందర్య, సువర్ణ తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 20న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ2 డివిజన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీ సి.ఈ.ఆర్ క్లబ్‌లో ఈ నెల 20వ తేదీ, శుక్రవారం రోజున ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్జీ2 ఏరియా అధికార ప్రతినిధి, ఏజీఎం (పర్సనల్) అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ముఖ్యంగా బీపీ, షుగర్, కీళ్లనొప్పులు, నడుము నొప్పి, అస్తమా, చర్మ వ్యాధుల వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారికి పరీక్షలు చేసి మందులు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ అరుదైన అవకాశాన్ని ఏరియా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అరవింద్ రావు కోరారు.

# భారత విద్యుత్ కేంద్రాల సదస్సులో రామగుండం ప్రతిభ

## సాంకేతిక ప్రదర్శనలో ప్రత్యేక గౌరవం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్టిపిసి రామగుండం ,తెలంగాణ బృందం భారత విద్యుత్ కేంద్రాల 2026 నిర్వహణ సదస్సులో భాగంగా నిర్వహించిన సాంకేతిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చాయి. ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు రాయపూర్లో ఈ సదస్సు "నాణ్యత, నమ్మకంతో తాప విద్యుత్ ఉత్పత్తి మెరుగుదల" అనే ప్రధాన అంశంతో జరిగింది.దేశవ్యాప్తంగా ఉన్న పలు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రామగుండం పరిశోధన–సాంకేతిక విభాగానికి చెందిన మూడు నమూనాలు ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. ఎమ్‌జీఆర్ బృందం అభివృద్ధి చేసిన 'సంపూర్ణ నిలుపుదల విధానం'కు ప్రత్యేక గౌరవం లభించింది. అలాగే ఇంధన నిర్వహణ విభాగం రూపొందించిన 'బెల్టై డోర్‌ఎక్స్ నమూనా' ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది.సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మకతకు గుర్తింపుగా దక్షిణ ప్రాంతం సాంకేతిక ప్రదర్శన పురస్కారాల్లో ప్రథమ ఉప విజేతగా నిలవడం గర్వ కారణంగా నిలిచింది. ఈ విజయంతో రామ గుండం కేం ద్రం దేశ స్థాయిలో మరోసారి తన ప్రతిభను చాటుకుంది.

## కౌన్సిలర్ కొత్త సుమలతగంగారెడ్డి ని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త;



బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన కొత్త సుమలతగంగారెడ్డి ని బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంగా పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారంకై నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాచర్ల సౌజన్యవినయ్ కుమార్, నలుమాచు రామక్రిష్ణ, కొత్తూరి మహేష్, యం.డి అజ్జు, మంద నర్సయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, సీపెల్లి గంగయ్య, యం.డి జహీరొద్దిన్, కొక్కుల రామ్మోహన్, గుండేటి రాజారమేష్, బీసవేని రాజశేఖర్ గౌడ్, ముద్దం కుమార్, చొక్కల్ల తిరుపతి, భైర కన్నా, సత్తు నర్సయ్య, చంద్రయ్య, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో ప్రభుత్వ డాక్టర్లు .పి. సురేష్ ఎస్. ప్రతిభ ఆధ్వర్యంలో పాఠశాలలోని 130 మంది విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహించారు. ఇందులో విద్యార్థుల హిమోగ్లోబిన్ పర్సంటేజ్, బి.పి, షుగర్, .ఐ.పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు సరైనటువంటి సూచనలు ఇచ్చారు.గతంలో డెంటల్ చెక్ అప్ చేసి అవసరమైన విద్యార్థులను కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రాజశేఖర్ , ఏ.ఎన్.ఎం. త్రివేణి, ఆశా వర్కర్లు వనిత, స్వప్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షి త్ మాట్లాడుతూ ప్రభుత్వము పాఠశాల విద్యార్థుల చదువు మధ్యాహ్నం భోజనం మాత్రమే కాకుండా వారి ఆరోగ్యము పట్ల చేపడుతున్నటువంటి చర్యలు పట్ల కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ డాక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ రాజమోళి,గంగాధర్ వెంకటేశ్వరరావు,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయంలో వాయిదా పడ్డ టెండర్లు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వివిధ రకాల దుకాణాలకు నిర్వహణకై అధికారులు బుధవా రం నిర్వహించిన వేలం పాటలు ప్రక్రియ కు స్పందన లేకుండా పోయింది, దీంతో బుధవారం నిర్వహించాల్సిన టెండర్లు అన్ని వాయిదా పడ్డాయి, దేవస్థానం పరిధిలో వివిధ దుకాణాల నిర్వహణ హక్కుల కై టెండర్ల ప్రక్రియను ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఈ ప్రొక్యూర్, సీల్డ్/బహిరంగ వేలం నిర్వహించేందుకు షెడ్యూలు ఖరీదు చేసిన టెండర్దారులు టెండర్ లో పాల్గొనకపోవడం తో ఇట్టి టెండర్లను రద్దు చేసినట్లు కొండగట్టు ఆలయ అధికారులు ఒక ప్రకటన తెలిపారు, అయితే ఆయా టెండర్లను తిరిగి వేలం నిర్వహించే తేదీని తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## తాటిపల్లిలో నువ్వుల పంట సాగుపై రైతులకు అవగాహన


మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం తాటిపల్లి లో బుధవారం కరీంనగర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మల్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నువ్వుల పంట సాగు వివిధ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు , నువ్వుల పంటల సాగులో సరైన మోతాదులో ఎరువుల వాడకం వల్ల ఉత్తమ ఫలితాలు, లాభాలు సాధించవచ్చునని శాస్త్రవేత్త హరికృష్ణ అన్నారు, ఈ సందర్భంగా క్షేత్రస్థాయి లో రైతులకు పలు సూచనలు అందించారు, కాగా వ్యవసా విద్యాలయానికి సంబంధించిన డిజిటల్ సాంకేతిక మాధ్యమాల ద్వారా వ్యవసాయ సూచనలను సలహాలను రైతుల పొందాలని మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు, కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏఈఓ శ్రీనివాసరెడ్డి, తాటి పల్లి సర్పంచ్ మెట్పల్లి లత, ఉప సర్పంచ్ లక్ష్మణాచారి రైతులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

గంగాధర,ప్రభాత వార్త :



మండలం లోని లక్ష్మీ మ్రదేవి పల్లి గ్రామంలోని శ్రీకేతమ్మ మ్యాడలమ్మ సమేత విగ్రహ ప్రతిష్టాపనకు కొరకు సామాజికవేత్త తుడి లచ్చన్న పదివేల రూపాయలు విగ్రహ ప్రతిష్టాపన కొరకు తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం ఆలయ కమిటీ కి అందజేశారు ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు, టిఎల్ యువసేన సభ్యులు ఉన్నారు

## సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ఆర్టిఐ కమిషనర్లు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీ మ్రనరసింహ స్వామిని( ఆర్టిఐ) స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు పి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, లు బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రుద్రపట్ల జయంతి శర్మ, స్వామి వారి తీర్థ ప్రసాదాలు వారికి అందజేశారు. అనంతరం ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ చైర్మన్ కొర కొప్పుల సత్యనారాయణ గౌడ్ , కమిషనర్లను శాలువాతో సన్మానించారు. వారి వెంట ఆర్డిఓ సురేష్, ఆర్ జి 1జిఎం లలిత్ కుమార్, తాసిల్దార్ వర్నాంది సుమన్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి, గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు చింతల రాజిరెడ్డి, రేకుంట్ల రవి, మాటూరు సమ్మయ్య, జనగామ హేమలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ

రామడుగు ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవాజి హరీష్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మనీష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరశురాం గౌడ్ కట్ల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజల శ్రీనివాస్ గౌడ్ చంద్రారెడ్డి తడగొండ హనుమంతు మాజీ సర్పంచ్ నరసయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ ఈశ్వర్ అరుణ్ అజయ్ బిట్టు రాంరెడ్డి పోచయ్య స్వామి మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు. ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై జిల్లా అధికారుల సమన్వయ సమావేశం బుధవారం రోజున కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత ఆధ్వర్యంలో 2025 26 సంవత్సరానికి ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) బి. ఎస్. లత మాట్లాడుతూ రాబోయే ఎస్ఎస్సి పరీక్షల కోసం అన్ని శాఖలు సమర్ధ వంతంగా సన్నద్ధం కావాలని, విద్యార్థులకు ఎట్టి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పరీక్షా కేంద్రాల దగ్గర ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని వివరిస్తూ వైద్య సదుపాయం, రవాణా సౌకర్యం, పోస్టల్ శాఖపరమైన చర్యలు, 144 సెక్షన్ అమలు చేయడం లాంటివి, విద్యుత్ సౌకర్యం, ప్రమాదాల పట్ల ,విద్యార్థుల భద్రతా పట్ల ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులు 100 శాతం లక్ష్యాలను సాధించుటకు తోడ్పాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మరియు జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు , రెవెన్యూ , వైద్య ఆర్టీసీ, ట్రెజరీ, ఫైర్ అండ్ సేఫ్టీ , జిల్లా పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ, పోస్టల్ శాఖ, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు హాజరయ్యారు.



# వృక్షాలపై కక్షెందుకు..?

**-పర్యావరణ ప్రేమికుడు ఆవేదన**

**-చెట్లను పరిరక్షించాలంటున్న ప్రకృతి ప్రకాష్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ అనేది మచ్చుకైనా లేకుండా పోతుందని, చెట్లను పరిరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కోనరావుపేట మండలంలోని కొలనూరు గ్రామంలో ప్రధాన రహదారి వెంట ఉన్న వృక్షాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపక్షాదుల కిలకిల రావాలతో, పరిసరాలు సుందరంగా పచ్చదనంతో కళకళలాడే గుట్టలు, విచ్చల విడిగా వెలసిన క్వారీలు క్రషర్ల మూలంగా ప్రస్తుతం బాంబులతో ధ్వంసం కావడంతో పర్యావరణం దెబ్బతిం టుందన్నారు. ఒకపక్క అడవులు అంతమవు తుండగా,భూముల ధరలకు రెక్కలు రాగానే జిల్లాలో గతంలో నాటిన రోడ్డు కిరువైపులా ఉన్న భారీ వృక్షాలను సైతం వాటికవే చనిపోయే పరిస్థితికి చేరుకుందన్నారు. చెట్ల మొదల్లోనే గొడ్డలితో చెట్ల కాండంలోని బెరడు ను తొలసీ వేస్తూ, చెట్ల ఎండిపోవడానికి కారణమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కొండలు, కోనలు ప్రకృతి రమణీయతకు



దర్పణాలుగా నిలుస్తాయనీ సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలు,అడవులను కాపాడుకుంటేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. విచ్చల విడిగా వెలసిన క్వారీలు, క్రషర్ల మూలంగా అడవుల నరికివేత, అడవి గుట్టల్లో మట్టి తవ్వకాలు, అడవులను దున్నడం ద్వారా ప్రకృతి వనారులు పూర్తిగా ధ్వంసం అవుతున్న పట్టించుకునే వారే లేరని వాపోయారు. ఎక్కడ చూసినా దుమ్ము ధూళితో స్మశాన వాతావరణ తలపిస్తుందని, అడవి గుట్టల్లో బాంబుల మోతలకు చిన్న జీవరాశి కూడా కనిపించకుండా పోయిందని, పర్యావరణ పరిరక్షి ంచే గుట్టలు గ్రానైట్ తో దుమ్ము ధూళిగా మారి కరిగిపోతున్నాయన్నారు.అడవుల నరికివేత, గుట్టల విధ్వంసంతో వన్యప్రాణులు, వనరాలు, చిరుతలు ఆవాసం కోల్పోయి, జనరణ్యంలోకి వస్తున్నాయని, అడవుల, గుట్టల్లో మునుముందు పశువులకు మేత కరువైతుందని, రైతులు చేసేదేం లేక వాటిని కళేబరాలకు అమ్ముకునే పరిస్థితి దాపురించిందన్నారు. పాడి పశువులను జూలో చూసే సందర్భం వస్తుందేమోనని, మేదావులు ప్రకృతి ప్రేమికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మేధావులు, విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని అడవుల నరికివేతలను అడ్డుకోవాలని, భావితరాలకు వన సంపదను

# వేములవాడ వార్త

## పల్లిమక్తకు గోదావరి జలాలు

**ఆనందోత్సవములో జనాలు జలాలకు**

**ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతానికి ఎత్తిపోతల ద్వారా జలాలు తీసుకురావాలని కల నేటితో తీరిపోయింది. గతంలో పల్లిముక్త గ్రామానికి నాయకులు వచ్చినప్పుడల్లా ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకు వస్తామని హామీలు ఇవ్వగా, ఆ హామీలు కాస్త నిజం కావడంతో స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండలంలోని పల్లిమక్త గ్రామంలోని కుమ్మరి కుంటలోకి గోదావరి జలాలను తరలించారు. మల్కాపేట రిజర్వాయర్ నుండి కుమ్మరి కుంటలోకి విడుదల చేయగా సర్పంచ్ జిన్న అనూష ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా పట్టా భూమి ఉన్న రైతులతో మాట్లాడి 150 మీటర్ల కందకం తీసి దారికి పైప్ లైన్ వేసి నీటి విడుదల చేయడం జరిగిందన్నారు. గ్రామానికి గోదావరి జలాలు తీసుకురావడంలో కృషిచేసిన సర్పంచ్ అనూషను స్థానికులు అభినందించారు. ఇక్కడ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు జిన్నా అనిల్,వార్డు సభ్యులు జాగిరి ఆనందం, జాగిరి కిరణ్, మోకేనపెల్లి బాలరాజు, జాగిరి లక్షీ ్మ శంకర్, చిద్రవేణి నరేష్, జిన్న సమత , రేగుల పద్మ, రైతులు, గ్రామస్థులు ఉన్నారు.

## వేములవాడలో క్రీడాకారుల సందడి

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 8వ యూత్ వాలీబాల్ పోటీలు బుధవారం రాత్రి క్రీడాకారుల డ్యాన్సులతో కళకళలాడాయి. 10 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో ఫుల్ జోష్‌తో చిందులు వేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్రీడాకారుల ఉత్సాహాన్ని చూసి, స్వయంగా వారితో కలిసి స్టెప్పులేశారు. ఎమ్మెల్యే స్వయంగా తమతో కలిసి డ్యాన్స్ చేయడంతో క్రీడాకారులు కేరింతలు కొట్టారు. సిరిసిల్ల, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ క్రీడా సంబరం వేములవాడలో పండుగ వాతావరణాన్ని నింపింది.

## గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

**- ఉత్పత్తుల ధ్వంసం...**

**-అదుపులో ఇద్దరు.... పరారీలో సూత్రధారి**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని గుట్టల ప్రాంతములో గుడుంబా తయారీ కొనసాగుతుందనే పక్కా సమాచారం మేరకు బుధవారం ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో గుడుంబా స్థావరంపై పోలీసులు దాడి చేసి, తయారీ ఉత్పత్తులను ధ్వంసం చేసి, తయారీ యంత్రాన్ని స్వాధీనం చేసుకొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... కరీంనగర్ నుండి టిజిఎస్ ఆర్టిసి ఏపి 15 జడ్ 0087 నెంబర్ గల బస్ ను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన పల్లపు రజిత, బోదాసు నాగేశ్వరీలు వద్ద సుమారు 10 లీటర్లు స్వాదీనము చేసుకొని విచారించగా చల్లూరు గుట్ట ప్రాంతములో గుడుంబా తయారీ కొనసాగుందని తెలపడంతో, ఆ వెంటనే దాడి చేసి, దీని సూత్రదారి బోదాసు సంపత్ గా తెలిపారు. అతని కోసం గాలింపు ముమ్మరం చేసినట్లు ఎస్ఐ వివరించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే గుడుంబాను వేర్లతో పిసికేస్తామని, దీని ఉత్పత్తిదారులకు చివర హెచ్చరిక అని హెచ్చరించారు.



## పెళ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి వైభవంగా భూమి పూజ

**దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం..**

**పాల్గొన్న సర్పంచ్ మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ సుధీర్ కుమార్**

మహాదేవపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఆచారాలకు నిలయమైన పెళ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు గంధసిరి వరలక్షి ్మ రామన్న దంపతులు ముందుకు వచ్చి, శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాళేశ్వర గ్రామస్తుల ఆచారం ప్రకారం..గ్రామంలో ఎలాంటి వివాహ కార్యక్రమాలు జరిగినా, శుభకార్యానికి ముందుగా పెళ్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి సంప్రదాయమని తెలిపారు. నూతన వధూవరులు అమ్మవారి ఆశీస్సులు పొందిన తర్వాతే వివాహ క్రతువులను ప్రారంభించడం అనవాయితీగా వస్తోందని తెలిపారు. కాగా గత కొంతకాలంగా అమ్మవారి విగ్రహాలకు సరైన ఆలయ నిర్మాణం లేక, భక్తులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. భక్తుల ఇబ్బందులను గమనించిన గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తన సొంత చొరవతో, దాతల సహకారాన్ని కూడగట్టి ఈ ఆలయ నిర్మాణ బాధ్యతను చేపట్టారు. సరైన వసతులు లేని చోట ఇప్పుడు ఒక సుందరమైన ఆలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ దేవత ఆలయాన్ని పునర్నిర్మించడం సంతోషదాయకమని, దీనివల్ల భక్తులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఆర్సీనీ వెంటనే అమలు చేయాలి

**ఎస్టీయు అధ్యక్షులు ప్రవీణ్**

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాష్ట్రోపాధ్యాయ సంఘం జయశంకర్ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం స్థానిక సంఘమిత్ర డిగ్రీ కాలేజీ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘం నుండి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ హాజరు కావడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ..ఉపాధ్యాయ , విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో ఎస్ టీయు ముందుంటుందని తెలిపారు. వెంటనే పీఆర్సీని అమలు చేయాలని,గడిచిన ఏడాది కుల గణన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని,డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ..సమగ్ర శిక్ష ఉద్యోగులు గత సంవత్సరం సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మె కాలానికి జీతం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర అదనపు కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం లిమిట్ లెస్ హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని, రిటైరైన ఉద్యోగులకు బకాయిలను వెంటనే చెల్లించాలని, పీ ఆర్సీ వెంటనే అమలుచేయాలని ఇప్పటికే ఒక పీఆర్సీ కాలం కాలగర్భంలో కలిసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గణేష్ ,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు, రాజమోళి, సదయ్య, జలీల్, శ్యామ్, రమేష్, హెబ్రీ,రవీందం పాల్గొన్నారు.

## కేఆర్ అంటేనే కమిట్మెంట్

వర్ధన్నపేట/ఫిబ్రవరి 18 ప్రభాత వార్త

కేఆర్ అంటేనే కమిట్మెంట్ తో పని చేస్తున్నాడని నీలా కాంట్రాక్టర్ గా దోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య ధ్వజమెత్తాడు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంట్రాక్టర్ల రాజ్యం నడిచిందని, కానీ నేడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారథ్యంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు. ఆనాడు కాంట్రాక్టులు చేసి సంపాదించిన డబ్బు సంచులతో బీఆర్ఎస్ టికెట్ తెచ్చుకున్నావని హేద్దేవా చేశారు. తెలంగాణ వాదంతో ప్రజలు నిన్ను గెలిపిస్తే, పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇచ్చావా? రేషన్ కార్డులు ఇచ్చావా?“ అని ప్రశ్నించారు. దళిత బంధు పథకంలో కూడా 30 శాతం కమిషన్లు వసూలు చేసిన ఘనత నీదని అన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం మొన్న బీజేపీ, నిన్న బీఆర్ఎస్ అంటూ గోడమీద పిల్లిలా పార్టీలు మారే నీచ చరిత్ర అని అన్నారు. అలాంటి నీకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును విమర్శించే నైతిక అర్హత లేదని హెచ్చరించారు. ఐపీఎస్ అధికారిగా పని చేసి రిటైర్డు అయి ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే ని ఎన్నికల్లో ప్రజలు 1.20 లక్షల ఓట్లతో ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం. మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు ఏర్పాటు. 100 పడకల ఆసుపత్రి, క్రీడా మైదానాల సాధన. అడిగిన వెంటనే అర్హులైన పేదలకు ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు. ఇలా ఒక విజన్‌తో, కమిట్‌మెంట్‌తో కేఆర్ నాగరాజు పనిచేస్తున్నారని కొనియాడారు. కేఆర్ అంటేనే కమిట్మెంట్.. కమిట్మెంట్ అంటేనే కేఆర్ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి,మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,సీనియర్ నాయకులు గడ్డం సమ్మయ్య గౌడ్,మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధన ద్వారానే విజయం సాధ్యం

### కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష

మంథని రూరల్ ప్రభాతవార్త:

విద్యార్థులు నిరంతర సాధన ద్వారానే విజయం సాధించడం సాధ్యం అవుతుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ)ఉష అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నృత్యాలు చేస్తూ,పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మొదటి సంవత్సర విద్యార్థులు వీడ్కోలు పలికారు. గత సంవత్సర కాలంగా విద్యార్థినీల మధ్య ఉన్న స్నేహాభావాన్ని, అధ్యాపకులతో ఉన్న గురు శిష్యుల బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉష మాట్లాడుతూ వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన కొనసాగుతుందన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లో విశాలమైన తరగతి గదులతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ అంబరీష్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఈ కళాశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చి ప్రయోజనం పొందాలన్నారు. ఏ ఐ కాలంలో మారుమూల ప్రాంతాల



పిల్లలు వెనకపడకూడదు అనే ఉద్దేశంతో దాతల సహకారంతో ఈ కళాశాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తాను ఇక్కడే పని చేసి పదవీ విరమణ పొందానని, ఈ కళాశాల గుర్తులు ఎన్నడూ మరచిపోలేనివి అన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పెండ్యాల శ్రీనిధి చేసిన యాంకరింగ్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, శ్రీదేవి, ఎల్ ఆర్ కే రెడ్డి, సబిత, మోనిక, సురేష్, దీపారాణి, సిబ్బంది బియ్యబాని, రాజయ్య,అనసూయ, ప్రభాకర్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకే జూట్ బ్యాగుల తయారీ

### శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### ఆర్జీ3 సేవా అధ్యక్షురాలు, జీఎం సుంకర

రామగిరి ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కే జూట్ బ్యాగుల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ3 సేవా అధ్యక్షురాలు సుంకర తిరుమల, ఆర్జీ3 జీఎం సుంకర.మధుసూదన్ అన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన రత్నాపూర్ గ్రామంలో బుధవారం సింగరేణి సేవా సమితి, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు సహకారంతో జ్యూట్ బ్యాగు శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ముఖ్యంగా నేడు ప్లాస్టిక్ వినియోగము, ప్లాస్టిక్ సంచుల వినియోగము, ఇతర ప్లాస్టిక్ వస్తువులు వినియోగము తీవ్రంగా పెరిగిందని అన్నారు. దీని మూలంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మన పూర్వీకులు చేతి గోనే సంచులు వాడే విషయాన్ని గుర్తు చేశారు. కానీ నేడు ఆహారంతో పాటు ప్రతి వస్తువును కూడా ప్లాస్టిక్ బ్యాగులులో తీసుకో పోవడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నామని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జూట్ బ్యాగులు తయారీ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మహిళ తన వంతు కర్తవ్యం గా ఇటు కుటుంబాన్ని చూసుకుంటూ అటు ఉపాధి కోసం ఇటువంటి శిక్షణా తరగతులలో పాల్గొనాలని వారు కోరారు.ఈ శిక్షణ ద్వారా తాను నేర్చుకొని స్వయం ఉపాధి పథకం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సింగరేణి యజమాన్యం స్థానిక



ప్రభావిత గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక యువతకు,మహిళలకు, భూనిర్వాసితులకు స్వయం ఉపాధి కల్పించే అవకాశాలలో భాగంగా ఇటువంటి శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానిక ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ఏ విధంగా అయినా సింగరేణి యజమాన్యం తోడ్పడుతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వీరిద్దరిని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ పొన్నవేని రాజేశం, ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, సేవా సెక్రటరీ రాళ్లబండ. ఉమారాణి, అసిస్టెంట్ సెక్రెటరీ భాస్కరల. అరుణ, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నమణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ , ఇన్స్రక్టర్ బోడా క్రాంతి,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లెలపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం

ముత్తారం, ప్రభాతవార్త:



ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సంప్రదాయబద్ధంగా ముగ్గు పోసే కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం, ఉపసర్పంచ్ జన్నె శ్రీవాణి ప్రవీణ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా చొప్పరి సాధనానందం, దొడ్డ బాలాజీ, పంచాయితీ రాజ్ ఏఈ జగదీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి హాజరై మాట్లాడారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సర్పంచ్ ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గడ్డం గట్టయ్య, చిగురు పోచయ్య, రుద్రవేణ, రేవతి, శంకర్, సిద్ధ సమ్మయ్య, అనవేన తిరుమల సాయి కుమార్ తో పాటు గ్రామస్తులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు

రామగిరి ప్రభాతవార్త:

గ్రామంలో ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో మురికి కాలువలలో పేర్కొని పోయిన చెత్తాచెదారం (షీల్ట్) తొలగింపు పనులను పరిశీలించారు. గ్రామంలోని మురికి కాలువలో భారీగా చెత్తాచెదరం పేర్కొని పోయింది. ఈక్రమంలో స్పెషల్ డ్రైవ్ కింద ఈ పనులను ప్రారంభించడం జరిగింది. గ్రామంలోని అన్ని మురికి కాలువలలో షీల్ట్ తీయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు జక్కుల పద్మ చందన్, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నమణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, స్థానిక నాయకులు సందెవేన కుమార్,ఖండే కిష్టయ్య, నగునూర్.శ్రీనివాస్, జంగేటి కుమార్, అల్లమ్ రాజేందర్,శ్యామ శ్యామసుందర్, మొగిలి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మంథని వార్త

## మచ్చుపేటలో మురికి కాలువలను శుభ్రం చేయించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో సర్పంచ్ చిలివేరి జ్యోతిలక్ష్మణ్ మురికి కాలువలను బుధవారం శుభ్రం చేయించారు. గ్రామంలో మురుగు నీరు నిలిచిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఆమె, స్వయంగా పర్యవేక్షించి పారిశుధ్య పనులను పూర్తి చేయిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్నందుకు గ్రామస్తులు, యువకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ముత్తారంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, వీధులన్నీ శుభ్రంగా ఉండేలా పనులను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గతంలో మిషన్ భగీరథ పైపులైన్ పనుల వల్ల దెబ్బతిన్న సిమెంట్ రోడ్లకు వెంటనే కాంక్రీట్ ప్యాచ్ వర్క్ చేయించి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించారు. తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారు. పాలకవర్గ సమిష్టి కృషితో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్ము రజితశ్రీనివాస్, వార్డు సభ్యులున్నారు.

## రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### -మండల వ్యవసాయ అధికారి అనూష

ముత్తారం, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ పథకాల లబ్ధి పొందాలంటే మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష ఒక ప్రకటనలో కోరారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి రైతు వేదిక, పారు పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏఈఓలు శ్రీలేఖ, సౌమ్యల ఆధ్వర్యంలో ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ బుధవారం నిర్వహించారు. పి.ఎం. కిసాన్ నగదు జమ కావాలన్నా, భవిష్యత్తులో వచ్చే ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అందాలన్నా ప్రతి రైతుకు ఫార్మర్ ఐడి ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆయా గ్రామాల రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే, వెంటనే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ లేదా సమీపంలోని మీసేవ కేంద్రాన్ని గానీ సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించిన జిల్లా కలెక్టర్, సత్యప్రసాద్ ,ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తదితరులకు నందయ్య కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో సహకరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో ప్రధాన పాత్ర వహించి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో భాగస్వామ్యమైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జగిత్యాల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి పాటుపడతారని ఆకాంక్షిస్తున్నట్లు నందయ్య తెలిపారు.

## తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలంలోని పెంబట్ల గ్రామంలో దుబ్బ రాజన్న జాతరలో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ గ్రామానికి చెందిన బొజ్జ రాజన్న ఆదివారం రోజున తప్పిపోవడం తో వారి కుటుంబీకులు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ నందు కంప్లైట్ చేయగా బుధవారం పోలీస్ వాహనం పెట్రోలింగ్ చేస్తుండగా అదృశ్యమైన వ్యక్తి పోతారం గణేశపల్లి తిరుగుతూ ఆచూకీ లభించడంతో పోలీసులు రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన అతని మేనల్లుడు అయినా కదుర్ల రాజు కు అప్పగించినట్లు ఎస్సై గీత తెలిపారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### -ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త:

వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని రామగిరి ఎంపీడీవో బ్రి శైలజ రాణి అన్నారు. బుధవారం రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ లోని సింగిరెడ్డి పల్లె గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో వాటర్ ట్యాంక్ , చేతి బోరింగ్ లు, నర్సరీ లో పెంచుతున్న మొక్కలను, ఉపాధి పనులను గ్రామ సర్పంచ్ తాండ్ర యమున శ్రీనివాస్ తో కలిసి ఆమె పరిశీలించారు. వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేతి బోరింగులు పనిచేసే విధంగా చూడాలన్నారు. అలాగే నర్సరీలో పెంచుతున్న 10 రకాల సీడ్స్ గల 5,500 మొక్కలను పరిశీలించి వాటిని పరిరక్షించాలని సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎండి నజ్మా, టెక్నీషియన్ అసిస్టెంట్లు సుప్రియ, అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్ ఎండి జహంగీర్ తదితరులున్నారు.



## గొల్లపల్లిలో సైబర్ మోసం

### -ఏపీకే ఫైల్ తో డబ్బులు గల్లంతు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో సైబర్ మోసం ఘటన చోటుచేసుకుంది. వాట్సప్ లో మిత్రుడు పంపిన ఏపీకే అప్లికేషన్ ఫైల్ ఓపెన్ చేయడంతో పలువురి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు గల్లంతైనట్లు ఆలస్యంగా తెలిసింది.మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి వాట్సాప్‌లో పీఎం అవాస్ యోజన పేరుతో ఏపీకే ఫైల్ రావడంతో, తన పేరు ఉందో లేదో తెలుసుకోవడానికి ఆ ఫైల్‌ను ఓపెన్ చేశాడు. దీంతో అతని మొబైల్ ఫోన్ హ్యాక్ అయ్యింది. అనంతరం హ్యాకర్లు అతని పేరుతో మిత్రులకు, వాట్సాప్ గ్రూపులకు లింకులను పంపించారు. మిత్రుడు పంపిన లింకేనని భావించి వాటిని ఓపెన్ చేసిన పలువురు సైబర్ మోసానికి గురయ్యారు.మండల కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి బ్యాంకు ఖాతా నుంచి రెండు విడతల్లో రూ.29 వేల రూపాయలు మాయమయ్యాయి. అలాగే మండలంలోని ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ ఖాతా నుంచి రూ.5 వేల రూపాయలు, ఇతరుల ఖాతాల నుంచి రూ.5 వేల చొప్పున డబ్బులు గల్లంతైనట్లు ఆలస్యంగా గుర్తించారు. విషయం తెలుసుకున్న బాధితులు వెంటనే అప్రమత్తమై 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.




వాట్సాప్‌లో వచ్చే ఏపీకే ఫైళ్లు, ఉచిత బహుమతుల పేరుతో పంపే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయ వద్దని గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి అన్నారు. ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెం టనే 1930కు కాల్ చేసి అధికారులకు సమా చారం ఇవ్వాలని ప్రజలను సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### -మండల వ్యవసాయ అధికారి అనూష

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమవుతుందని మండల వ్యవసాయ అధికారి అనూష అన్నారు. ముత్తారం మండలం మచ్చుపేటలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్)లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించి ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో సాగు చేయడం వల్ల పెట్టుబడి తగ్గడమే కాకుండా, ప్రజలకు పోషక విలువలు కలిగిన ఆహారం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, వాటి వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీటీసీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

మంగపేట ఫిబ్రవరి18, ప్రభాతవార్త

మంగపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ కి వెన్నుముకలా ఉన్న వ్యక్తి బుధవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగపేట మండల పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ కాంగ్రెస్ పార్టీలో మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సీతక్క పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులు అయ్యి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ములుగు జిల్లా (నియోజకవర్గం) వ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతుంది అని తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ కి అయన రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించిగా పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తాం అని తెలియజేశారు.

## ధర్మపురి వార్త

## కాలువ కల్వర్టుపై సైడ్ వాల్ నిర్మాణం ప్రారంభం

### -హర్షం వ్యక్తం చేసిన రైతులు, వాహనదారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న కాలువ కల్వర్టుకు సైడ్ వాల్ లేకపోవడంతో వాహనదారులు, రైతులు ప్రమాద భయంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సంబంధిత ఎస్సారెస్పీ అధికారులు స్పందించలేదని గ్రామస్తులు తెలిపారు. సైడ్ వాల్ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వార్త పత్రిక లో గతం లో కూడా కథ్నన ప్రచురితమైనప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో రైతులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించిన స్థానిక సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి కల్వర్టుపై సైడ్ వాల్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు రైతులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, వార్డు సభ్యులు ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.2.06 లక్షలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించగా రూ.206727 ఆదాయం సమకూరింది. అలాగే 4 విదేశీ నోట్లతో పాటు స్వల్ప మొత్తంలో మిశ్రమ వెండి,మిశ్రమ బంగారం సమకూరాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అర్చకులు బూస ప్రవీణ్ కుమార్,జన్మంచి శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్లు శ్రీపతి సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం రేపటికి వాయిదా

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలో త్వరలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా, అందుకోసం గురువారం కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సమీక్ష సమావేశం ఈ నెల 20 కి వాయిదా వేసినట్టు దేవస్థానం ఈవో శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 1.00 గం.లకు ఇట్టి సమావేశం ప్రారంభమవుతుందని, సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకావాలని ప్రకటనలో ఆయన సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా అందించేలా చర్యలు తీసుకోండి

**రాష్ట్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త :**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి దశలో ప్రారంభించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిచేసుకునేలా చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి,హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం తిమ్మా పూర్ మండలం రేణికుంట,అల్గునూర్ తదితర గ్రామల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి,హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ పలు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన చేశారు. ఈ మేరకుఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఆలస్యంగా వస్తున్నా యని పలువురు లబ్ధిదారులు కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొదటి దశలో ప్రారంభించిన ఇండ్ల తుది పనులు మార్చి 31 లోపు పూర్తి కావాల్సిందేనని,నిర్మాణ పనులకు సంబంధించి ఎక్కడా జాప్యం జరగవద్దని,అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రోగ్రెస్ చాలా బాగుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అధికారుల పనితీరును ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్,ఆర్ అండ్ బి ఈఈ నర సింహచారితో పాటు ఆయా సంబం ధిత శాఖల అధికారులు,సిబ్బంది,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి

- శిక్షణతోనే అన్ని విషయాలు అవగాహన కలుగుతుంది
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**








సర్పంచులు గ్రామాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆద్వర్యం లో జగిత్యాల న్యాక్ కేంద్రం లో జగిత్యాల నియోజకవర్గ సర్పంచుల ఓరియంటేషన్ 5 రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచులకు దిశానిర్దేశం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం నేర్చుకోవడం శిక్షణ తోనే మానవ పురోగతి పురోగతి సాధ్యంసర్పంచులు నేటి సమాజం లో సాంకేతికత ను అందిపుచ్చుకోవాలి...నూతన సర్పంచులు గ్రామాల అభివ్రుద్ధి కి చిత్త శుద్ధి తో చొరవ తీసుకోవాలీ.వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలీ.నేడు ప్రపంచం లో గ్రామాల్లో ప్రధాన సమస్య ప్లాస్టిక్..ప్లాస్టిక్ నివారణ కు తమ వంతుగా కృషి చేయాలి.ప్రజలను చైతన్య వంతులు గా చేయాలి.డంపింగ్ యార్డు ను ఉపయోగించి,తడి పొడి చెత్త తో ఎరువుల తయారీ విధానం చేపట్టాలి.కరెంట్ కి ,వాటర్ లైన్ గ్రామ పంచాయతీ సిబ్బందికి సాంకేతిక శిక్షణ ఎలక్ట్రికల్ పంబ్లింగ్ సర్టిఫికెట్ లు వచ్చేలా నాక్ లో శిక్షణ అందించాలి.గ్రామాల్లో కొన్ని ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుంది అన్నారు.గ్రామాలకు మంజూరైన మహిళా సంఘం భవనం గోదాం లు నిర్మాణం లో త్వరిత గతిన పురోగతి చేపట్టాలి.ఇ జి ఎస్ పేరు మార్పు చేసి నిబంధనలు కఠినం చేయటం వల్ల ఉపాధి కూలీలకు, గ్రామాలకు నష్టం కలుగుతుంది.మనం చెల్లించే జి ఎస్ టి లో 40 శాతం మాత్రమే కేంద్రం నుండి నిధులు వస్తున్నాయి అని నూతన నిబంధనల వల్ల రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఇది రాజకీయ వేదిక కాకున్నా సర్పంచులుకు అవగాహన ఉండాల్సిన విషయం అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సహకారం నా సహకారం ఉంటుంది అని,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం కూడా తీసుకుంటాం అని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డిపిఓ మదన్ మోహన్ ,న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్,ఎంపీడీవో చిరంజీవి,సర్పంచుల ఫోరమ్ జిల్లా మండల అధ్యక్షులు గంగారెడ్డి,కట్ట రాజేందర్,ఎంపీడీవో లు,సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి వారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## తులాభారంతో మొక్కు తీర్చుకున్న అభిమాని

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఇదే క్రమంలో ఆది శ్రీనివాస్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఒక అరుదైన మొక్కును ఓ అభిమాని తీర్చుకున్నారు. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి లక్ష్మి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేశారు. గత ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మె ల్యేగా విజయం సాధించాలని కోరుకుంటూ, ఆయన గెలిస్తే ఎమ్మెల్యే ఎత్తుకు సమానంగా తులాభారం బెల్లం పంచు తామని వారు మొక్కు కున్నారు. తాము కోరుకున్న విధంగా ఆది శ్రీనివాస్ విజ యం సాధించడంతో, స్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్యే సమక్షంలోనే తులాభారం వేసి, బెల్లం పంచిపెట్టి తమ మొ క్కును భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.



# జేఈఈ ఫలితాల్లో ఉత్తమ పర్సంటైజ్ సాధించిన జగిత్యాల ఆల్ఫోర్స్ విద్యార్థులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఐఐటీ జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఉత్తమ పర్సంటైల్ సాధించారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి తెలిపారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన జగిత్యాల విద్యార్థిని జి లాస్య రెడ్డి 96.87 నీ అభినందించారు. అదేవిధంగా ఎండి జబీరుద్దీన్ 88.03, ఎండి అజీబ్ ఖాన్ 86.34, జి సహస్ర 85.94, ఆర్ లావణ్య 85.17, బి తేజ 83.3, ఏ యశస్వి 81.34, ఈ సహస్ర 80.03 పర్సంటైల్ సాధించినట్లు పేర్కొన్నారు. రెండో విడత ఫలితాల్లో విద్యార్థులందరూ కూడా ఇంకా మంచి పర్సంటైల్తో అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు

# ఇంటర్మీడియట్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా అదన కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఇంటర్మీడియట్ 2026 వార్షిక పరీక్షలను పారదర్శకంగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కమిటీ,వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ బి. నారాయణ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 30 థియరీ పరీక్షా కేంద్రాలనుఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో 16 ప్రభుత్వ కళాశాలలు, 2 మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలు ,12 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అన్ని కేంద్రాల్లో ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులతో పాటు పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామని వివరించారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు కఠినంగా ఉంటాయని కన్వీనర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు కేవలం 5 నిమిషాల లేటు నిబంధన మాత్రమే వర్తిస్తుందని, ఉదయం 9:05 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు తమ బస్సు సర్వీసులను రీషెడ్యూల్ చేసి సహకరించాలని కోరారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము,పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు వై.రమేష్ బాబు,కె. వేణు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించడమే సెస్ లక్ష్యం

**-సెస్ వైస్ చైర్మన్ తిరుపతి -రైతుకు పరిహారం అందజేత**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

రైతులకు మెరుగైన సేవలు అందించడమే సెస్ లక్ష్యమని వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో బుర్ర రవీందర్ గౌడ్ కు సెస్ ద్వారా పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు పూర్తిస్థాయిలో సేవలందించిన ఏకైక సంస్థ సెస్ మాత్రమే అన్నారు. కొద్దిరోజుల క్రితం రవీంద్ర గౌడ్ చదివిన ఆవు విద్యుత్ షాక్ గురై మృతి చెందిందన్నారు.నష్ట పోయిన రైతుకు నష్టపరిహారం కింద సెస్ ద్వారా రూ. 40 వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట సర్పంచ్ జలగం అరవిందరావు,ఉప సర్పంచ్ బిట్ల బాబు, సెస్ ఏఏఈ, లైన్ ఇన్స్పెక్టర్, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, మామిండ్ల అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

